విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శుక్రవారం 18 అక్టోబరు 2024 8 పేజీలు

ఇసుక కష్టాలు... ఇంతింత కాదయా!

- ఆన్లైన్, ఆఫ్లైన్ విధానం అంటూ గందరగోళం
- టెండర్ల ద్వారా అనుచరులకు కట్టబెట్టిన ప్రభుత్వం

విశాలాంధ్ర-కొవ్వూరు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు నాలుగు నెలలైనా ఇసుక వినియోగదారులకు కష్టాలు తప్పడం లేదు. ఒకవైపు ఉచితం అంటూనే రీచ్‌ల వద్ద టన్ను ఇసుకకు ధరను నిర్ణయించి దానితోపాటు రవాణా చార్జీలు లోడింగ్ చార్జీలు ఇతరత్రా చార్జీలు వసూలు చేయడంతో వినియోగదారులకు ఖర్చు తడిసి మోపుడు అవుతోంది. అలాగని పూర్తిస్థాయిలో ఇసుక అందడం లేదని వినియోగదారులు వాపోతున్నారు మరోవైపు గ్రామ వార్డు సచివాలయాలకు ఇసుకను బుక్ చేసుకోవడానికి వెళితే సర్వరు కొన్ని నిమిషాలు మాత్రమే పనిచేసి ఆగిపోతుందని దీంతో తాము నిరాశతో వెనుతిరిగి వెళ్లాల్సి వస్తుందని వారు వాపోతున్నారు. మరోవైపు స్లాట్‌బుక్ ▶మిగతా 2లో..

ఏరులైపారనున్న మద్యం

- అమలులోకి వచ్చిన నూతన మద్యం పాలసీ
- నూతన దుకాణాలకు చేరుకున్న మద్యం కేసులు
- నేటి నుంచి అందుబాటులోకి మద్యం దుకాణాలు

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : ఎట్టకేలకు ప్రభుత్వం అనుకున్న విధంగానే మద్యం విక్రయాలు ప్రైవేటుపరం చేస్తూ నూతన మద్యం పాలసీ అమల్లోకి తీసుకు వచ్చింది. దీనికి సంబంధించి ఈ నెల 14వ తేదీన లాటరీ ప్రక్రియ ద్వారా జిల్లాలో 144 దుకాణాలను కేటాయించగా బుధవారం ఆయా దుకాణాలకు మద్యం కేసులు చేరుకున్నాయి. నేటి నుంచి జిల్లాలో మద్యం విక్రయాలు ఏరులై పారనున్నాయి. గత వైసిపి ప్రభుత్వ హయాంలో మద్యం విక్రయాలు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచాయి. దీంతో ఎక్కడా కూడా లూజ్ సేల్స్ కు అవకాశం లేకుండా పోయింది. ప్రస్తుతం కేటాయించిన నూతన మద్యం దుకాణాల్లో లూజ్‌సేల్స్‌కు అవకాశం లభించ డంతో మద్యం విక్రయాలు జోరు అందుకో నున్నాయి. దీంతో మందుబాబుల జేబులు ఖాళీ కానున్నాయని చెప్పవచ్చు. గతంలో మద్యం సేవించా లంటే కనీసం 180 ఎంఎల్ బాటిల్ దుకాణంలో కొనుగోలు చేయాల్సి ఉండేది. ప్రస్తు తం అందు బాటులోకి వచ్చిన నూతన మద్యం దుకాణాల ద్వారా మద్యం ప్రియులకు 30, 60, 90, 120, 150 ఎంఎల్ వరకు లూజ్ విక్ర యాలు జరిపే అవకాశం కల్పించి నట్లయ్యింది. దీంతో గతంతో పోలిస్తే ఇప్పటి నుండి మద్యం అతిగా సేవించే మద్యం ప్రియులు పెరుగుతారని తెలుస్తుంది. ఒకపక్క మద్యం బాటిల్ పై మద్యపానం హానికరమని ప్రచారం చేస్తూనే మరోవైపు మద్యం ప్రియులకు మద్యం విచ్చలవిడిగా అందుబాటులోకి వచ్చే అవకాశం కల్పించ డం గమనార్హం. ఈ విధంగా మద్యం ఇబ్బడి ముబ్బడిగా అందుబాటులోకి రావడంతో పేద ప్రజల జీవితాలు మరింత దిగజారే స్థాయికి వెళ్తాయనేది తేటతెల్లం అవుతుంది. మద్యం దుకాణాలను దక్కించుకున్న సిండికేట్లు, లైసెన్స్ దారులు విక్రయాలకు కొత్త ఎత్తులకు పదును పెడుతున్నారు. ఏడాదికి రూ.65 లక్షలు పెట్టి లైసెన్స్ తీసుకుంటున్న నేపథ్యంలో మద్యం విక్రయాల్లో అనేక అవకతవకలు చోటుచేసుకునే అవకాశం లేకపోలేదు. ఎప్పటి లాగానే ▶మిగతా 2లో..

మహనీయుల మార్గంలో పయనించాలి

వాల్మీకి జయంతి వేడుకలో కలెక్టర్

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా వారి మార్గంలో పయనించి అనుకున్న లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో గురువారం జిల్లా బి.సి. సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి, జిల్లా రజక సంఘం అధ్యక్షులు సిహెచ్ కట్లయ్య, తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ సంస్కృతంలో రామాయణాన్ని ఆదికావ్యంగా వ్రాసిన వాల్మీకి మహర్షి ఆదికవిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి, జిల్లా రజకసంఘం అధ్యక్షులు సిహెచ్ కట్లయ్య, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తదితరులు వాల్మికి గుణగణాలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా బి.సి. సంక్షేమాధికారి ఆర్.వి. నాగరాణి, బి.సి. కార్పోరేషన్ ఇడి డి. పుష్పలత, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. భాస్కర్, జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి ఎన్.ఎస్. కృపావరం, డిపివో కె. అనురాధ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి జీవితం ఆదర్శనీయం

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర-భీమవరం: రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన ఆదికవి వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయమని వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొని మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రామాయణాన్ని లోకానికి పరి చయం చేసిన ఆదికవి వాల్మీకి మహర్షి అని, రామాయణ మహా కావ్యాన్ని రచించడం ద్వారా సీతారాముల సద్గుణాలను, గొప్పదనాన్ని చెప్పడంతో పాటు ఆదర్శ వంతమైన జీవితం, సమాజ శ్రేయస్సుకు అవసరమైన ఎన్నో జీవన సూత్రాలను తెలియచేసిందన్నారు. తొలుత వసతి గృహాల విద్యార్థులు స్వర్ణ కుమారి, ఏసు వాల్మీకి జీవిత చరిత్రను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా బి.సి సంక్షేమ శాఖ అధికారి జి వి ఆర్ కె.ఎస్ ఎస్ గణపతిరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ వసతి గృహాల అధికారులు, సిబ్బంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలపై ప్రభుత్వ నిర్లక్ష్యం

మౌలిక సౌకర్యాలు లేక విద్యార్థులు విలవిల

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో నానాటికి మౌలిక వసతులు కరువవుతున్నాయి. ఎక్కడ చూసినా సమస్యల వలయంలో గురుకుల విద్యాలయాలు విలవిలలాడుతున్నాయి. గురు కుల పాఠశాలల్లో చదువుతున్న అత్యధికులు ఎస్సీలు, బీసీలు కావడంతో వారి చదువుపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని పలు ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ముమ్మిడివరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల పరిస్థితి దయనీయంగా మారింది. దసరా సెలవులు పూర్తయినప్పటికీ విద్యార్థినిలు పాఠశాలకు రావాలంటేనే భయపడుతున్నారని వారి తల్లిదండ్రులు బాహాటంగా పేర్కొంటున్నారు. శానిటేషన్ కాంట్రాక్టర్ చేయవలసిన పనులు కూడా స్కూల్ మేనేజ్మెంట్ చైర్మన్ దాతలపై ఆధారపడి చేయించడంతో గురుకుల పాఠశాలలో సొసైటీ పరిస్థితి ఏమిటనేది అర్థమవుతుందని పలువురు విమర్శిస్తు న్నారు. పాఠశాల భవనాలపైకి తుప్పలు, తీగలు పాకడంతో పాటు జంగిల్ క్లియరెన్స్ చెయ్యక పోవడంతో తరగతి గదుల్లోకి విషసర్పాలు, పురుగులు వస్తాయని భయంతో విద్యార్థినిలు ఆందోళన చెందు తున్నారని వారి తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. విద్యార్థులకు సరిపడా భోజనం పెట్టడం లేదని వాపోతున్నారు. గతంలో అనేక ▶మిగతా 2లో..

నిబంధనలకు అనుగుణంగా బాణసంచా విక్రయాలు

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా బాణసంచా విక్రయాలు జరపాలని పట్టణ సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద గురువారం బాణసంచా వ్యాపారులతో సమీక్ష నిర్వహించారు. హోల్సేల్, రిటైల్ బాణసంచా వ్యాపారాలకు తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బాణసంచా దుకాణాల వద్ద తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉండాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరంగా చర్యలు చేపట్టాలని హెచ్చరించారు.

నారాయణపురం హైస్కూల్లో అవగాహన సదస్సు

విశాలాంధ్ర - ఉంగుటూరు : నారాయణపురం వివేకానంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులకు డిస్లెక్సియా అవేర్నెస్ మంత్ సందర్భంగా డిస్లెక్సియా అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల దివ్యాంగుల ప్రత్యేక ఉపాధ్యాయురాలు పి.భాగ్య లక్ష్మి మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థులకు అభ్యసన లోపాలు ఉండే అవకాశం ఉందని ఆ లోపాలను ప్రత్యేక శిక్షణ ద్వారా సరిదిద్దవచ్చన్నారు. వారిలో సామర్థ్యాలను వెలికి తీసి ప్రత్యేక విధి విధా నా లను అనుసరిస్తూ భోధన సాగించడం ద్వారా వారిని సమాజం లో ఉన్నత వ్యక్తి గా తీర్చి దిద్దవచ్చని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ నాగూర్ మీరా సాహెబ్ మాట్లాడుతూ డిస్లెక్సియా / అభ్యసన లోపాలు కలిగిన పిల్లలో పురోభివృద్ధి సాధించ డానికి విద్యార్థులు, సహ విద్యార్థులు,తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, ప్రత్యేక ఉపాధ్యాయులు, సమాజం కలసి కృషిచేయా లని పిలుపునిచ్చారు. అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గోపికి మానవతా ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - పెంటపాడు: ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో మానవతా సంస్థ ముందు వరుసలో ఉంటుందని పెంటపాడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ ఎస్.నాగరాజా అన్నారు. పెంటపాడు గ్రామం కునాకర పేటకు చెందిన ఉండ్రాజవరపు గోపికి ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో తీవ్ర అనారోగ్యానికి గురై కదలలేని పరిస్థితిలో,మంచానికే పరిమితం కావడం,ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మానవతా పెంటపాడు శాఖ వారు బుధవారం మానవతా జిల్లా పర్యావరణ పరిరక్షణ చైర్మన్ మరియు జిల్లా విద్యా కమిటీ కన్వీనర్ తాడేపల్లి మోహన్ రావు ఆధ్వర్యంలో గోపి నివాసం వద్ద ఆయనకు రూ.11వేలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ రాజా చేతుల మీదుగా యు.గోపి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.

జిల్లా గ్రంథాలయ సంస్థలో వాల్మీకి జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-ఏలూరు: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ,ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆశ్వయుజ పౌర్ణమి సందర్భంగా సంస్కృతంలో మొట్టమొదటి కవులు అయిన మహాఋషి, రామాయణాన్ని రచించిన ఆదికవి,మహర్షి వాల్మీకి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ముందుగా డిప్యూటీ లైబ్రేరియన్ ఎ.నారాయణరావు మహర్షి వాల్మీకి చిత్రపటంనకు పూలమాలలతో నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిప్యూటీ లైబ్రేరియన్ మాట్లాడుతూ శ్రీరాముడు అనే మహా పురుషుడి వృత్తాంతాన్ని రామాయణంగా రాసింది ఎవరంటే ఎవరైనా వాల్మీకి మహర్షి అని ఠక్కున చెప్పేస్తారని అన్నారు. వాల్మీకి రాసిన రామాయణంలో 24వేల శ్లోకాలు, ఏడుఖండాలు ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఎం. శ్యామల బాబు, పి.అప్పర్ల కుమార్, పి. కృష్ణారావు, అసిస్టెంట్ లైబ్రేరియన్ విటి సందీప్ కుమార్, ఎండీ.ఎ.అస్లం పాషా, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యను అభ్యసిస్తే అపార అవకాశాలు

ఎడ్యుకేషన్ ఫెయిర్‌కు అనూహ్య స్పందన

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: భారతీయ విద్యార్థులు యూఎస్ఏలో ఉన్నత విద్యను అభ్యసిస్తే ఎన్నో అపార అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని ఏపీ నిట్ డీన్ స్టూడెంట్స్ కెరీర్ అలుమ్ని అండ్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ డాక్టర్ కార్తీక్ శేషాద్రి సూచించారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లోని ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్, అలుమ్ని ఇంటర్నేషనల్ రిలేషన్స్, ఇన్విక్టా కెరీర్ కన్సల్టెన్సీ సంయుక్త ఆధ్వర్యంలో అమెరికాలోని తొమ్మిది ప్రతిష్ఠాత్మక విశ్వ విద్యాలయాల ప్రతినిధులతో హయ్యర్ ఎడ్యుకేషన్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ బిఎస్. మూర్తి, రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ అసోసియేట్ డీన్ లు డాక్టర్ కార్తికేయ శర్మ, డాక్టర్ జి.సంతోష్ కుమార్ మాట్లాడుతూ యూఎస్ఏలో ఉన్నత విద్యను అభ్యసించాలని చాలామంది విద్యార్థులు కలలు కంటారు, కానీ ఏ విశ్వ విద్యాలయంలో ఎటువంటి కోర్సులు అందుబాటులో ఉంటాయి, వసతులు, సౌక ర్యాలు వంటి విషయాలు తెలియక ఎంతో మంది వెనుకడుగు వేస్తున్నారని తెలిపారు. యుఎస్ఏ వెళ్లి తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలను కునే విద్యార్థులకు ఈ ఫెయిర్ ఎడ్యుకేషన్ ఎంతగానో దోహదపడు తుందని వివరించారు. ఇన్విక్టా కెరీర్ కన్సల్టెన్సీ డైరెక్టర్ (విజయవాడ) డాక్టర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ

యుఎస్ఏ లోని పలు విశ్వ విద్యాలయాలు అధునాతన వసతులతోపాటు కొత్త కొత్త కోర్సులను అమలు చేస్తున్నాయని చెప్పారు. ఎంఎస్ కోర్సులకు ఎప్పుడూ డిమాండ్ ఉంటుందన్నారు. బీటెక్ మూడు, నాలుగు సంవత్సరాల విద్యార్థుల నుంచి ఈ ఫెయిర్ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించడం అభినందనీయమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లినాయిస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (చికాగో) సలహాదారు సాక్షి మెరుగు, శాన్ జోస్ స్టేట్ యూనివర్సిటీ కాలిఫోర్నియా ఇండియా కంట్రీ కోఆర్డినేటర్ కరుణ విశ్వ కరన్, యూనివర్సిటీ ఆఫ్ సౌత్ అలబామా రీజనల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, మిడిల్ టెన్నెస్సీ స్టేట్ యూనివర్సిటీ ప్రతినిధి కే.సౌజన్య, యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్సాస్ ప్రతినిధి లక్ష్మి అంబటి, యూనివర్సిటీ ఆఫ్ సౌత్ కరోలినా అప్‌స్టేట్ - స్పార్టన్‌బర్గ్ (సౌత్ కరోలినా) ప్రతినిధి సమీరా కుంబా, వెబ్‌స్టర్ యూనివర్సిటీ - వెబ్‌స్టర్ గ్రోవ్స్, మిస్సోరీ, సీనియర్ బిజినెస్ డెవలపర్, అనూష సృజన, తుల్సా విశ్వవిద్యాలయం (తుల్సా, ఓక్లహోమా) రీజనల్ మేనేజర్, ఎన్. మైత్రి, బ్రాడ్లీ యూనివర్శిటీ ప్రతినిధి మన్మీత్ కౌర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యం

(1వ పేజీ తరువాయి)

సమస్యలపై ఈ పాఠశాలలో స్వయంగా విద్యార్థులు నిరసనలకు దిగడంతో స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు యుద్ధ ప్రాతిపదికపై శానిటేషన్ పనులు చేయించారని విద్యార్థినిల తల్లిదండ్రులు అంటున్నారు. ఇటీవల దసరా సెలవుల్లో స్కూల్ డార్మెటరీ పైన వాటర్ ట్యాంకర్ క్లీనింగ్ చేస్తుండగా పక్షుల కళేబరాలు, మట్టి, నాచు పేరుకుపోయి ఉన్నాయని కమిటీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. తరచూ విద్యార్థినిలకు చర్మ సంబంధిత వ్యాధులు, దురదలు, వస్తున్నాయని గగ్గోలు పెడుతున్నారు. బోర్ వాటర్ మంచిగా లేదని, స్కూలుకు సంబంధించి అన్ని ట్యాంకులకు ఆర్‌డబ్ల్యూఎస్ ప్రాజెక్ట్ వాటర్ కనెక్షన్ ఇచ్చి నీటిని సరఫరా చేయాలని విద్యార్థినిల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. సెక్యూరిటీ ఏజెన్సీలతో పాటు, శానిటేషన్ ఏజెన్సీల పనితీరు సరిగా లేదని, ఇటీవల సెక్యూరిటీ సూపర్వైజర్ ప్రభావతి రెండు నెలలు సెలవుపై వెళ్లారని, ఆమె స్థానంలో మరొకరిని ప్రిన్సిపాల్ నియమించడంతో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు ఆమెను పెట్టడానికి మీరు ఎవరని నిలదీయడంతో అసలు సూపర్వైజర్ జాయిన్ అవ్వడానికి వచ్చినట్లు తెలిసింది. సెక్యూరిటీ సూపర్వైజర్‌తో గతంలో ఆఫీస్ పనులు చేయించుకునేదని పలు ఆరోపణలు ఉన్నాయి. గత ఏడాది సూపర్వైజర్ నిర్లక్ష్యం కారణంగా పాఠశాలలోకి అగంతకుడు ప్రవేశించాడని అప్పట్లో జిల్లా ఎస్పీకి స్కూల్ కమిటీ ఫిర్యాదు చేసింది. ఆ నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న అన్ని పాఠశాలలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం సెక్యూరిటీ సూపర్వైజర్‌ను వెనకేసుకుని ప్రస్తుత ప్రిన్సిపాల్ వ్యవహరించడం పట్ల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ప్రిన్సిపాల్ తీరుపై మండిపడుతున్నారు. గురుకుల పాఠశాలల సొసైటీ నుండి శానిటేషన్, సెక్యూరిటీ, సిబ్బంది జీతాలు జారీ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వహిస్తుందని పలు విద్యార్థి సంఘాలు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్లు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ముమ్మిడివరం బాలికల గురుకుల పాఠశాలలో జరుగుతున్న దుష్పరిణామాలపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థినిలకు మౌలిక వసతులు కల్పించాలని సర్వత్రా విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇంతింత కాదయా!

(1వ పేజీ తరువాయి)

చేసుకునే కార్యాలయాల్లో సిబ్బంది ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 వరకు పని చేస్తుందని చెప్పడం విశేషం. సర్వర్ తక్కువ సేపు పనిచేయడం వెనుక ప్రభుత్వ హస్తముందని, ఈ నేపథ్యంలో రీచ్ ల వద్ద ఎక్కువ ఇసుకను నిల్వ ఉంచి బ్లాక్ మార్కెట్కు అడ్డదారుల్లో తరలించడానికి కుట్ర జరుగుతోందని తెలుస్తోంది. కూటమి లోని అనుచరులకు రీచ్ లను అప్పగిస్తున్నారన్న అపవాదు ఉంది. జిల్లాలో ఓపెన్ రీచ్‌లు 17 ఉన్నప్పటికీ ఇప్పటికి 14 రీచ్‌లలో టెండర్లు ఖరారు చేసామని మైనింగ్ అధికారులు చెబుతున్నారు. మరో మూడు రీచ్‌లకు టెండర్లు త్వరలోనే పూర్తి చేస్తామని చెబుతున్నారు. ఉచిత ఇసుక అంటూ టెండర్లు విధానం ఎందుకు ప్రవేశపెట్టారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం టన్నుకు 90 రూపాయలకు బిడ్డు పిలవగా టెండర్లు వేసిన వారు 50 రూపాయలకు అంతకంటే తక్కువ కూడా కోట్ చేసి టెండర్లు తగ్గించుకున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి ఈ విధానంలో కూడా దోపిడీ జరిగే విధానం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-లింగపాలెం: గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం వల్ల ప్రజలకు కావలసిన అభివృద్ధి ఉంటుందని ఎమ్మెల్యే రోషన్ కుమార్ అన్నారు. లింగ పాలెం మండలంలో పల్లె పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలనలో గ్రామాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో రూ3.70 కోట్లతో13 సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. అయ్యప రాజుగూడెం, కలరాయనగూడెం, బోగోలు,నరసన్న పాలెం, ములగలంపాడు, రంగాపురం, ముడి చెర్ల, వేములపల్లి, ఆశన్న గూడెం, బాదరాల,పోలాసి గూడెం గ్రామాలలో పర్యటించి సిమెంటు రహదారుల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. వేములపల్లిలో పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమాలలో తహసిల్దార్ నజీమ్, ఎంపీడీవోవాణి, పంచాయతీ విస్తరణాధికారి రత్నకుమార్, పంచాయతీరాజ్ ఏఈ జగన్నాధరావు,వివిధ శాఖల అధికారులు కూటమి నాయకులు పెదబాబు,గరిమెళ్ళ చలపతి, ముసునూరు రాము, నందిగామ సీతారాం తిలక్(బాబి) వేంపాటి సత్తిబాబు, సర్పంచులు, పంచాయతీ,రెవెన్యూ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పోతుల వెంకాయమ్మ మృతికి సంతాపం

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: పెద్ద తాడేపల్లి సర్పంచ్ పోతుల అన్నవరం తల్లి వెంకాయమ్మ ఇటీవల మరణిం చారు. ఈ విషయం తెలిసిన అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎంజిఎన్ఆర్ఇజి ఎస్ పీడీ జీవికే. మల్లి ఖార్జున్ రావు,దళిత డప్పు కళాకారుల రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కళింగ లక్ష్మణరావు, ఆకుతీగపాడు 9వ వార్డు సభ్యుడు సురగాల రాంబాబు గురువారం పోతుల అన్నవరంను ఇంటి వద్ద కలిసి ఆయనను పరామర్శించారు. కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోవడం చాలా బాధాకరమని, ఆ వెలితిని ఎవరు తీర్చలేరని మల్లిఖార్జున రావు అన్నారు.

శాఖా గ్రంథాలయంలో వాల్మీకి జయంతి

విశాలాంధ్ర -భీమవరం: మహర్షి వాల్మీకి రచనలు భారతదేశం గొప్ప సాంస్కృతిక వారసత్వం, నైతిక విలువలను బలోపేతం చేయడానికి దోహదం చేస్తాయని కెజిఆర్ఎల్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.ఎస్. చంద్రాజీ అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సమకాలీన సమాజంలో నైతిక సమగ్రతను, ధర్మబద్ధమైన జీవనాన్ని సూచించే పాఠాలను ఆయన గ్రంథాల్లో కనిపిస్తుందని గుర్తు చేశారు. తొలుత వాల్మీకి చిత్రపటానికి చదువరులు, సిబ్బంది పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎస్.వెంక టేశ్వరరావు, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

మద్యం

(1వ పేజీ తరువాయి)

మద్యం దుకాణాలపై ఎక్సైజ్ శాఖకు పూర్తి అజమాయిషి దక్కింది. మద్యం ధరల నియంత్రణతో పాటు నూతన మద్యం పాలసీని సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత ఎక్సైజ్ శాఖ పైనే ఉంది. దీంతో ఎక్సైజ్ శాఖ నూతన మద్యం పాలసీని పకడ్బందీగా అమలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అనేక ప్రాంతాల్లో ఇంకా మద్యం దుకాణాలు ఏర్పాటుకు సరైన స్థలాలు లభించకపోవడంతో పూర్తిస్థాయిలో మద్యం దుకాణాలు ఏర్పాటు కాలేదు. ఏలూరు నగరంతో పాటు చింతలపూడి, జంగారెడ్డిగూడెం, నూజివీడు, కైకలూరు తదితర పట్టణాలతో పాటు రూరల్ ప్రాంతాల్లో మద్యం దుకాణాలు ఏర్పాటుకు అవసరమైన స్థలాలను కొందరు ముందుగానే సిద్ధం చేసుకున్నారు.

క్లాప్ డ్రైవర్లకు న్యాయం చేయాలి

ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన

విశాలాంధ్ర -భీమవరం: క్లాప్ డ్రైవర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగా రావు డిమాండ్ చేశారు. తమ అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత ఎనిమిది రోజులుగా విధులు బహిష్కరించి ఆందోళన చేస్తున్న క్లాప్ డ్రైవర్స్ కు ఏఐటియుసి అధ్వర్యంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్ మిల్లు కార్మికులు గురువారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాలని పి.ఎఫ్, ఇఎస్ఐ కల్పించాలని, కనీస వేతనం రూ 18.500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్లీన్ అండ్ గ్రీన్ వాహనాల మరమ్మతులను ప్రభుత్వం భరించాలని, సెలవులు మంజూరు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పాలా త్రిమూర్తులు, పి.యాకోబు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ విలువల ప్రతినిధి వాల్మీకి

విశాలాంధ్ర -భీమవరం: తరాలు మారినా అంతరాలు పెరిగినా ఇప్పటికీ భారతీయులందరినీ ఐక్యం చేసి ఒక జాతిగా తీర్చి దిద్దిన ఆదికవి వాల్మీకి మహర్షి అని ఆర్.ఆర్. డి.ఎస్. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన అన్నారు. కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో గురువారం కళాశాలలో వాల్మీకి జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉన్నతమైన భారతీయ విలువలను తరతరాలుగా స్ఫురణకు తెస్తున్న వాల్మీకి రామాయణం మనకు ఆదర్శమని గుర్తు చేశారు. కార్యక్రమంలో తెలుగు విభాగం హెడ్ డాక్టర్ కాకుమాని శ్రీనివాస రావు, డాక్టర్ అరవింద్ స్వామి, డాక్టర్ పి.రాజశేఖర్, కె.లక్ష్మీకాంతం, జి.ఉమా మహేశ్వరి, పి.అమూల్యారావు, జి.ప్రసాద్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెదేపాలోనే బీసీలకు సముచిత స్థానం

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు : పురుషోత్తముడైన శ్రీరాముని దివ్య చరితను పరమ పవిత్రమైన రామాయణం రూపంలో వాల్మీకి మహర్షి ప్రపంచానికి అందించారని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏలూరు నగరంలోని శాంతినగర్ ప్రాంతంలోని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యాలయం సిబ్బంది వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. బోయవానిగా జన్మించిన రత్నా కరుడు మహర్షిగా పరివర్తన చెందిన తీరు మానవ జీవితంలో మార్పును సూచిస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. వేడుకల్లో కూటమి నాయకులు నందిగం సీతారామ తిలక్, మాగంటి హేమ సుందర్, వీర్ల ప్రతాప్, నందిగం రవిచంద్ర, చల్లగొళ్ళ సుమన్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఓటుహక్కు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మణిదివ్య పేర్కొన్నారు. మండల కేంద్రమైన పట్టణంలోని ప్రకాశం డిగ్రీ కళాశాలలో గురువారం విద్యార్థిని విద్యార్థులకు ఓటు నమోదు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మణిదివ్య మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం రెవెన్యూ అధికారుల ద్వారా కానీ, ఈ సేవ కేంద్రం ద్వారా కానీ నమోదు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో బట్టు .వెంకటేశ్వర్లు , వీఆర్ఏ జ్యోతి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

రీసర్వే చేసిన గ్రామాలలో తిరిగి సర్వే

ధాన్యం కొనుగోలు, ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ల నమోదుపై సమీక్ష

విశాలాంధ్ర-లింగపాలెం: గత ప్రభుత్వంలో రీసర్వే చేసిన గ్రామాలలో పొరపాట్లను సవరించేందుకు శుక్రవారం నుంచి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ నజీమ్ తెలిపారు. లింగపాలెం మండలంలో రీ సర్వే సవరణలు, ధాన్యం కొనుగోలు,ఎమ్మెల్సీ ఎన్నికకు పట్టభద్రుల ఓటర్ల నమోదు, తదితర విషయాలకు సంబంధించి రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సమీక్ష నిర్వహించారు.గత ప్రభుత్వ హయాంలో పోచవరం, మఠం గూడెం,మల్లేశ్వరం, లింగపాలెంలో భూముల రీసర్వే జరిగిందని ఆ సమయంలో ఏవైనా పొరపాట్లు జరిగితే వాటిని సరి చేయటానికి శుక్రవారం నుంచి రీ సర్వే నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ నెల 18న మల్లేశ్వరం, 19నపోచవరం, 22న చంద్రన్నపాలెం, 23న మఠంగూడెం, 24న లింగపాలెంలో రీసర్వే నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రీసర్వేలో తహశీల్దార్, రీసర్వే డిప్యూటీ తహసిల్దార్, మండల సర్వేయర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్, గ్రామసర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి పాల్గొంటారని తెలిపారు. బాధిత రైతులు రీసర్వే సదస్సులో పాల్గొని తమ భూముల ఖచ్చితమైన వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఎమ్మెల్సీ స్థానానికి జరిగే ఎన్నికలకు పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని తహసిల్దార్ సూచించారు. ఓటర్ల నమోదు నవంబర్ 6 వరకు సమయం ఉందని వివరించారు. దీనికి సంబంధించి 6303473957 నంబర్ను సంప్రదించాలని తహశీల్దార్ తెలిపారు. సమీక్ష కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ నాగబాబు, సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ దుర్గ ప్రసాద్,గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

న్యాయ సేవాధికార సంస్థ

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత నిర్వాహకులపైనే ఉందని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో స్థానిక జేవియర్ నగర్ లోని సెయింట్ జేవియర్ బాలుర వసతి గృహాలను కార్యదర్శి రత్న ప్రసాద్ తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, వసతి గృహాల పరిశుభ్రత, మంచినీరు, ఆహారము, వైద్యం మరియు రక్షణ సదుపాయాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థు లకు బాలల హక్కులపై అవగాహన కలిగించారు. అలాగే విద్యార్థులకు న్యాయ వ్యవస్థ పని తీరుపై అవగాహన కోసం క్యాంపులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ లాయర్ పి. వెంకటేశ్వరరావు, హాస్టల్ వార్డెన్ ఫాదర్ కిషోర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



అంగరంగ వైభవంగా శ్రీనివాసుని కళ్యాణం

విశాలాంధ్ర - ద్వారకాతిరుమల : బ్రహ్మోత్సవాల్లో ముఖ్యఘట్టమైన ద్వారకా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారి కళ్యాణమహోత్సవం గురువారం రాత్రి అంగరంగవైభవంగా జరిగింది. శ్రీక్రోధినామ సంవత్సరం, ఆశ్వయుజమాస బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీనివాసుని కళ్యాణం గోవింద నామస్మరణలు, వేద మంత్రోచ్చరణల మధ్య కదురమ ణీయంగా సాగింది. శ్రీవారి తూర్పుగాలిగోపురం ఎదురుగా భారీకళ్యాణ వేదికను ఏర్పాటుచేసి కళ్యాణ పరిసరాలతో పాటు ఆలయ పరిసరాలన్నీ విద్యుద్దీప అలంకరణలు చేశారు. ముందుగా రకరకాల పుష్పమాలికలతో, పచ్చిపూలతో, బెంగుళూరు పుష్పాలతో, అరటిబోదెలతో, మామిడితోరణాలతో, విద్యుద్దీప అలంకరణలతో, కళ్యాణవేదికను సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం ఆలయంలో తొళక్కం వాహనంపై శ్రీవారి, అమ్మవార్ల కళ్యాణమూర్తులను ప్రత్యేక అలంకరణలు చేశారు. ఆలయ అర్చకులు వేదపండితులు, ఆగమపాఠశాల విద్యార్థుల వేదమంత్రోచ్చరణలు గజ, అశ్వసేవల నడుమ వాహనాన్ని కళ్యాణవేదికవద్దకు తెచ్చారు. కళ్యాణతంతు చివరిఘట్టంలో భక్తుల గోవిందనామస్మర ణలు, భాజాభజంత్రీలు వేదమంత్రాలు నడుమ శుభముహూర్త సమయంలో నూతన వధూవరుల శిరస్సులపై జీలకర్ర బెల్లం ధరింపజేసి మాంగల్యధారణ, తలంబ్రాల వేడుకలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. దేవస్థానం తరపున శ్రీవారికి ఆలయ చైర్మెన్ ఎస్వీ సుధాకరరావు, ఆయన కుమారుడు ఉత్సవ ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వాహణాధి కారి ఎన్.వి.యస్.ఎన్. మూర్తి పర్యవేక్షించారు. చట్టపరమైన భద్రతా ఏర్పాట్లను, బందోబస్తును ఎస్సై టి.సుధీర్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమానికి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు తదితర ప్రముఖులు హాజరయ్యారు.

పల్లెల్లో ప్రగతి వెలుగులు

విశాలాంధ్ర -భీమడోలు : గ్రామాల్లో ప్రగతి వెలుగులు నింపేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. గురువారం భీమడోలు మండ లంలోని సూరప్పగూడెం, చెట్టున్న పాదు, ఆగడాల లంక, లక్ష్మీపురం, లక్ష్మీపురం, కాళింగపేట, రత్నాపురం గ్రామాల్లో పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ధర్మరాజు సీసీ రహదారులు, మురుగు కాలువల నిర్మాణాలకు భూమి పూజ చేసి, శిలాఫలకాలను ఆవిష్కరించారు.తొలుత వాల్మీకి జయంతి పురస్కరించుకుని సూరప్పగూడెం గ్రామంలో మహాకవి వాల్మీకి చిత్రపటానికి ఎమ్మెల్యే ధర్మరాజు, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ పద్మావతిదేవితో కలిసి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. రత్నాపురం గ్రామంలో రూ. 25లక్షలతో నిర్మించిన రైతు సేవాకేంద్రాన్ని కోరుకొల్లు సర్పంచ్ దాట్ల సుబ్బలక్ష్మీతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు శిరిబత్తిన కొండబాబు, జనసేన మండల అధ్యక్షులు ప్రత్తి మదన్,బీజేపీ మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ పటేల్,టీడీపీ నాయకులు గన్ని నాగగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయుల 495వ వర్ధంతి

విశాలాంధ్ర - పాలకొల్లు: శ్రీకృష్ణదేవరాయుల 495వ వర్ధంతి కార్యక్రమాన్ని పాలకొల్లులో, శ్రీకృష్ణదేవరాయ సేవాసమితి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ బొమ్మలు సెంటర్లో ఉన్న శ్రీకృష్ణ దేవ రాయలు విగ్రహానికి ముందుగా పూల మాలలు నివాళులు అర్పించారు. అనంతరం పోడూరు మండలం వేడంగి గ్రామంలో విశ్వమానవవేదిక ఉచిత వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనాలు ఉచితంగా పంపిణీ చేశారు. సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు యర్రంశెట్టి వెంకటరత్నం, మద్దాల వాసు, ముచ్చర్ల సంజయ్, వంగా నరసింహారావు, జక్కంపూడి కుమార్, గుండుమోగులు వీరస్వామి, వివిధ సేవా సంస్థల అధిపతులు, శ్రీకృష్ణదేవరాయ సేవా సమితి సభ్యులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాల్మీకి జయంతోత్సవం

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాల్మీకి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అధ్యక్షత వహించారు. విద్యార్థుల నుద్దేశించి వరప్రసాద మూర్తిరాజు మాట్లాడుతూ వాల్మీకి రామాయణాన్ని రాశారని, సంస్కృతంలో ఆదికవి అని, వాల్మీకిని కిరాతకుడని పేర్కొన్నప్పటికీ స్వభావ రీత్యా కిరాతకుడు కాదని మంచి స్వభావిక లక్షణాలు కలవాడని, రామాయణంలో తాను కూడా ఒక పాత్రగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి.మధు రాజు, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర -పోడూరు : పోడూరు మండలంలో పలు గ్రామాలకు శుక్రవారం ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ప్రజలు సహకరించాలని ఎలక్ట్రికల్ ఈ.ఈ కొల్లాభతుల మధు కుమార్ తెలిపారు, పండిత విల్లూరు ఫీడర్, పోడూరు సబ్ స్టేషన్, కొమ్ముచిక్కాల సబ్ స్టేషన్,పెనుమదం సబ్ స్టేషన్ ల వద్ద మెయింటెనెన్స్ పనులు ఫీడర్స్ లైన్ మరమ్మతులు, చెట్టు కొమ్మలు తొలగించనున్నందున పోడూరు,పండిత విల్లూరు, జగన్నాధపురం, కవిటం, వేడంగి, మట్టపర్రు, జిన్నూరు,పెనుమదం గుమ్ములూరు, పైడవ కొమ్ము చిక్కాల,పిమ్మరాజు పోలవరం, వాలమర్రు ,కాపవరం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఆయన తెలిపారు.

మంత్రి నాదెండ్లను కలిసిన అప్పలనాయుడు

విశాలాంధ్ర- ఏలూరు : జనసేన పిఏసి చైర్మెన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్‌ను ఏలూరు జిల్లా ఇంఛార్జి మంత్రిగా నియమించిన సందర్భంగా గురువారం అమరావతిలోని సచివాలయంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, మండల అధ్యక్షులు వీరంకి పండు తదితరులు పాల్గొన్నారు.

పారబోలా 9తో నూజివీడు ట్రిబుల్ ఐటీ ఒప్పందం

విశాలాంధ్ర -నూజివీడు :ఒక ఇంక్యుబేషన్ సెంటర్‌ను స్థాపించడం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో ప్రాజెక్టులను ప్రోత్సహించడం లక్ష్యంగా పారాబోలా 9 మరియు నూజివీడు ఆర్ జేయుకేటి మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. నూజివీడు ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్. అమరేంద్ర కుమార్ పారాబోలా 9 చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ ప్రణవ్ మూర్తి సమక్షంలో ఒప్పందం జరిగింది. ఇందులో భాగంగా అక్టోబర్ 15-16 తేదీలలో నిర్వహించిన హ్యాకథాన్ 12 జట్లు పోటీలో పాల్గొని తమ వినూత్న పరిష్కారాలను ప్రదర్శించాయి. ఈ ఈవెంట్లో మొదటి స్థానంలో నిలిచిన జట్టు రూ. 16,000,రెండవ స్థానంలో నిలిచిన జట్టు రూ. 8,000 గెలుపొందారు.ఇందులో భాగంగా సి ఎస్ సి విభాగం నుండి 15 మంది ఈ 4 విద్యార్థులు పారాబోలా 9 కంపెనీకి ఎంపికయ్యారు. ఇది నూజివీడు ట్రిబుల్ ఐటీ యొక్క టాలెంట్ పూల్ యొక్క సామర్థ్యాన్ని హైలైట్ చేయడమే కాకుండా విద్యా మరియు పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడంలో విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను తెలియజేస్తుందని,ఇటువంటి భాగస్వామ్యాలు విద్యార్థులకు మరింత ఆవిష్కరణ మరియు ఆచరణాత్మక అభ్యాస అనుభవాలను ప్రేరేపించడానికి సిద్ధంగా ఉన్నాయని ఆచార్య అమరేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డీన్ ఆఫ్ అకడమిక్స్ శ్రావణి, సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బండి ప్రసాద్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మణ్‌రావు, సి ఎస్ సి హెచ్ ఓ డి డాక్టర్ నాగార్జునదేవి, ఇతర అధ్యాపకులు పున్నారు.

వాల్మీకి చిరస్మరణీయుడు

విశాలాంధ్ర-భీమడోలు: ప్రపంచ దేశాలలో ఆదరణ కలిగిన రామాయణాన్ని రాసిన ఆదికవి వాల్మీకి మహర్షి చిరస్మరణీయుడని పలువురు వక్తలు అన్నారు. భీమడోలు శాఖా గ్రంథాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి నిర్వహించారు. గ్రంథపాలకుడు కె. శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వాల్మీకి చిత్రపటానికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సాహిత్యలోకానికి వాల్మీకి చేసిన సేవలు మరువలేనివి అన్నారు. చిన్నతనం నుంచి రామాయణం వంటి ఇతి హాసగ్రంథాలను చదివి జ్ఞానం, నైతిక విలువలు నేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, బాలబాలికలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కైకరం ఫ్లైఓవర్ బ్రిడ్జి సర్వే

విశాలాంధ్ర- ఉంగుటూరు: కైకరం వద్ద జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి నేషనల్ హైవే అథారిటీ అధికారులు వేగం పెంచారు. 1.790 కి.మీ. పొడవునా బ్రిడ్జి నిర్మాణానికి కేంద్రం రూ.70 కోట్లు మంజూరు చేసింది. నిర్మాణం కోసం భూ సేకరణ చేస్తున్నారు. ఆ భూముల్లో భవనాలు, నివాస గృహాలు వాణిజ్య కట్టడాలు ఉన్నాయి.వాటికి పరిహారం అందించేందుకు కట్టడాల విలువ గుర్తిస్తున్నారు. ఈ ఫ్లై ఓవర్ బ్రిడ్జి కోసం అనేకసార్లు సర్వే చేయడం జరిగింది.

దివ్యాంగులు సదరన్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర-భీమవరం: జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల నందు ఏర్పాటుచేసిన సదరన్ క్యాంపులను దివ్యాంగులు సద్విని చేసుకుని సదరన్ ధ్రువపత్రాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. దివ్యాంగులకు ఇబ్బంది లేని విధంగా క్యాంపులలో సౌకర్యాలను కల్పించాలని, అత్యంత పారదర్శకంగా క్యాంపులు నిర్వహణ ఉండాలని కలెక్టర్ సూచించారు.తణుకు జిల్లా ఆస్పత్రి నందు ఎముకలు, కండరాలు వైకల్యం, కంటి వైకల్యం, మూగ, చెముడు వైకల్యం, మానసిక వికలాంగత్వ పరీక్షలకు మంగళ, శుక్రవారాల్లో క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలో ఎముకలు, కండరాల వైకల్యం, కంటి వైకల్యం పరీక్షలకు మంగళ,శుక్రవారాల్లో క్యాంపులు నిర్వహిస్తా రన్నారు. భీమవరం ఏరియా హాస్పిటలలో ఎముకలు, కండరాల వైకల్యం పరీక్షలకు సోమవారం, నరసాపురం ఏరియా ఆసుపత్రిలో ఎముకలు, కండరాల వికలాంగత్వం పరీక్షలకు బుధవారం క్యాంపు నిర్వహిస్తా రని తెలిపారు. పాలకొల్లు ఏరియా ఆసుపత్రిలో ఎముకలు, కండరాల వికలాంగత్వం పరీక్షలకు బుధవారం, ఆకివీడు సిహెచ్‌సిలో ఎముకలు, కండరాలు వికలాంగత్వ పరీక్షలకు బుధవారం క్యాంపు నిర్వహిస్తా రన్నారు. ఆచంట సిహెచ్‌సిలో ఎముకలు, కండరాలు వికలాంగత్వ పరీక్షలకు బుధవారం క్యాంపు నిర్వహించడం జరుగుతుంది.దివ్యాంగులు సదరన్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

దేశానికి పట్టుకొమ్మలు పల్లె సీమలు

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు

విశాలాంధ్ర - పాలకొల్లు : పూజ్య బాపూజీ కన్న కలలు సాకారం ఎన్డీఏ ప్రభుత్వంలోనే సాధ్యం అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు అన్నారు. గురువారం యలమంచిలి మండలంలోని ఆర్యపేట గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించబోయే సిసి రోడ్లకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మేడపాడు గ్రామంలో డాక్టరు బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి మంత్రి అంజలి ఘటించారు. రూ 20 లక్షల వ్యయంతో రెండు చోట్ల నిర్మించబోయే సిసి రోడ్లకు భూమి పూజ నిర్వహించి, శిలాఫలకాలను మంత్రి నిమ్మల రామానాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ప్రజలు నమ్మి టిడిపిని భారీ మెజార్టీతో గెలిపించి మంచి ప్రజాతీర్పు ఇచ్చారని అన్నారు. రూ.14 లక్షల కోట్లు లోటులో ఉన్నప్పటికీ సంక్షేమం అభివృద్ధికి నిధులు కొరత లేదని, దశలవారిగా ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేర్చి తీరుతామని అన్నారు. నిరు పేదల ఆకలిని తీర్చేందుకు రాష్ట్రంలో 200 వరకు అన్న క్యాంటీన్లు ప్రారంభించి, కేవలం పదిహేను

రూపాయలకే మూడు పూటలు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి విద్య ఒక్కటే రాజమార్గం అని 16 వేల 500 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డిఎస్సీ ప్రకటించామని అన్నారు. కార్యక్రమంలో డిఈఈ పి.శ్రీనివాస రావు, కలవకొలను దుర్గా రామస్వామి, సి.హెచ్. వెంకట నారాయణ, రామాయణం త్రిమూర్తులు, జి. వెంకటరత్నం, తహశీల్దారు జి.పవన్ తదితరులు పాల్గొన్నారు.

డబల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర -భీమవరం: గడిచిన నాలుగు నెలల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని, అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని ఉక్కు భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. భీమవరం బిజెపి కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరసాపురం పార్లమెంట్ పరిధిలో దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న రహదారుల నిర్మాణానికి కేవలం 4 నెలల్లో కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరు చేసిందన్నారు. రూ.43 కోట్లతో భీమవరం - దొంగసింది రహదారి (11.4 కిలోమీటర్లు), గుట్లపాడు రేవు - బర్రెవానిపేట రహదారి (4.130 కిలోమీటర్లు), రూ 31.40 కోట్లతో భీమవరం- పిప్పర రహదారి (5 కిలోమీటర్లు), భీమవరం బైపాస్ (2,643

కిలోమీటర్లు), రూ 25 కోట్లతో భీమవరం- పిప్పర రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని అన్నారు. డబల్ ఇంజన్ సర్కార్ వల్ల రాష్ట్ర ప్రజలకి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, భీమవరం నుంచి లోసరి, భీమవరం నుంచి పిప్పర వరకు నాలుగు లైన్లతో నేషనల్ హైవేను కలపడంతో భీమవరం నుంచి విజయవాడకు, భీమవరం నుంచి మచిలీపట్నం వరకు ప్రయాణం చాలా త్వరగా వెళ్ళవచ్చునని తెలిపారు.

గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

విశాలాంధ్ర - కలిదిండి: రాష్ట్రంలో పారదర్శక పాలన సాగుతుందని, గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని పెదలంక, కోట కలిదిండి గ్రామాల్లో పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రామాలు అభివృద్ధి చెందలేదన్నారు. అభివృద్ధి అంటే ఏమిటో కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందని అన్నారు. మండలంలో రూ 5.80 కోట్లతో 23 గ్రామపంచాయతీలలో 60 సిసి రోడ్ల వేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పోకల జోగిరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభనేని. శ్రీనివాస చౌదరి, వీరమల్లు. నరసింహారావు, సిహెచ్. రవీంద్ర, మాజీ డిసి చైర్మన్ పెటేటి. సత్యనారాయణ, గుడివాడ.ఫణి, పంచాయతీరాజ్ ఏఈ బి. శ్రీనివాస్ రావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు శ్రీ వర్మ ఎంపిక

విశాలాంధ్ర - గణపవరం: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్థాయి పోటీల్లో ఎంపికై రాష్ట్ర స్థాయి పోటీలకు శ్రీ వర్మ గురువారం ఎంపికైనట్లు గణపవరం జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ ఎం. పద్మావతి తెలిపారు. ఏలూరు అల్లూరి సీతారామ స్టేడియంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అండర్ - 14 వాలీబాల్ సెలక్షన్ లో గణపవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న ఎం. అఖిల్ శ్రీ వర్మ అండర్ -14 వాలీబాల్ కు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడని విద్యార్థి అఖిల్ శ్రీ వర్మను విద్యాకి శిక్షణ ఇచ్చిన పిడి పద్మావతిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వి ఎస్ ఎన్ మూర్తి, ఉపాధ్యాయులు అభినందించారు.

నేటి నుంచి గ్రామ రెవెన్యూ సభలు

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు మండలంలో రీ సర్వే పూర్తయిన 12 రెవిన్యూ గ్రామాల్లో శుక్రవారం నుండి గ్రామ రెవిన్యూ సభలు నిర్వహిస్తున్నట్లు రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ కూనప రాజు సూర్యనారాయణ రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. రెవిన్యూ గ్రామ సభలు నవంబర్ రెండవ తేదీ వరకు జరుగుతాయన్నారు. గ్రామస్థాయిలో భూమికి సంబంధించిన రీ సర్వే సమయంలో తలెత్తిన సమస్యలు పరిష్కరించేందుకు ఈ సదస్సులు ఉపయోగపడతాయన్నారు. సదస్సులలో స్వీకరించిన వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈనెల 18న కొండేపూడి, అగ్రహారం లోనూ, 19న గొరగన మూడిలోనూ, 22న పెన్నాడ అగ్రహారంలోనూ, 23న విస్సాకోడేరు లోను, 24న వేండ్ర లోను, 25న గరగపర్రు లోను, 26న గొల్లలకోడేరు లోను, 29న కోరుకొల్లు లోను, 30న మోగల్లు లోను, నవంబర్ 2న పాలకోడేరు మండల కేంద్రంలో గ్రామ సభలు జరుగుతాయని, ప్రజలంతా వినియోగించుకోవాలని కోరారు.

మొగల్తూరు - వెంప రహదారి నిర్మాణాన్ని చేపట్టాలి

విశాలాంధ్ర - మొగల్తూరు : అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మొగల్తూరు మండలంలోని మొగల్తూరు వెంప ప్రధాన రహదారి పై ప్రయాణం నరక కూపంగా మారింది. నక్కావారి పాలెం, పడమటిపాలెం, గొల్లగూడెం ప్రాంతాలలో రహదారి పై పెద్ద పెద్ద గుంతలు పడడంతో నిత్యం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు చెబుతున్నారు. గుంతల్లో పడి అనేక మంది వాహనదారులు గాయాల పాలవుతున్నారని ప్రస్తుతం గుంతలైనా పూడ్చాలని మొరపెడుతున్నారు.

జిల్లా అథ్లెటిక్స్ పోటీలకు వేలంగి విద్యార్థులు

విశాలాంధ్ర - కరప : కరప మండలం వేలంగి మెర్లాస్ జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో జరుగు అథ్లెటిక్స్ పోటీలకు అర్హత సాధించారని పాఠశాల ప్రధానో పాధ్యాయులు భారతి తెలిపారు. ఈనెల 24వ తేదీ నుండి తూర్పుగోదావరి జిల్లా లో జరుగు అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారని ఆమె తెలిపారు. క్రీడాకారులు దుర్గాప్రసాద్ వీర మణికంఠస్వామి, రాంబాబు, మనీషా, అభిరామ్, భగవాన్, వీరేంద, ప్రవీణ్ జోష్ వీరదుర, సాయి రితిక, వరలక్ష్మి, లక్ష్మీ దీప్తి, సాయి సుధా, ఈ పోటీలలో పాల్గొంటారు అన్నారు. వీటి సిహెచ్ కృష్ణ, స్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మెర్ల వీరయ్య చౌదరి, బోండా వెంకన్న రావు, గ్రామ సర్పంచ్ సవిలే నీలిమ రాజేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

19న జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2024 పార్ట్ - 2 ప్రసారం

విశాలాంధ్ర - తూర్పు గోదావరి: ప్రతిష్ఠాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డులను ఘనంగా నిర్వహించింది. జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్-2 అక్టోబర్ 19 సాయంత్రం 6 గంటలకు ప్రసారం చేయనున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎనర్జిటిక్ యాంకర్స్ సుధీర్, వర్షిణి ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారన్నారు. ఆషిక, సౌందర్యల అద్భుతమైన ప్రదర్శనతో అన్ని సీరియల్ కుటుంబాల ప్రత్యేక ఎంట్రీతో ఘనంగా ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగిందన్నారు. మేఘసందేశం సీరియల్ నటి భూమి నృత్య ప్రదర్శన ఈవెంట్‌కు మరింత సంప్రదాయ కళను తీసుకొచ్చిందన్నారు.

యాంకర్ వర్షిణి జీ హీరోలందరితో కలిసి అద్భుతమైన మాస్ డాన్స్తో వీక్షకుల్లో ఉత్సాహాన్నింపిందన్నారు. టాలీవుడ్ లవ్లీ పెయిర్ తరుణ్, శ్రియశరణ్ ఎంట్రీ షో మరింత ఆహ్లాదంగా సాగిందన్నారు. శ్రియ సినిమాల్లోని ప్రసిద్ధిగాంచినసన్నివేశాలను డ్రామా జూనియర్స్ పిల్లలు రీక్రియేట్ చేసి నవ్వులు పూయించారన్నారు.తర్వాత్ జీ తెలుగు తారల అల్లరి, శ్రియ డాన్స్పెర్ఫామెన్స్ షోకి హైలెట్గా నిలిచాయన్నారు. ఉత్తేజకరమైన, వినోదభరితమైన, భావోద్వేగభరితమైన ప్రదర్శనలతో కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగిందన్నారు. మీప్రియమైన తారలు వారి అసాధారణ ప్రతిభ, సృజనాత్మకత, అంకితభావాన్ని ప్రశంసిస్తూ ప్రతిష్ఠాత్మక జీకుటుంబం అవార్డులు 2024 అందుకున్నక్షణాల్లో జీ తెలుగు వేదికగా మీరూ భాగం కావాలన్నారు.

అర్బన్ క్రూయిజర్ టైజర్ లిమిటెడ్ ఎడిషన్ విడుదల

విశాలాంధ్ర - రాజమండ్రి: టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) ఈరోజు తమ అత్యంత ప్రజాదరణ పొందిన మోడల్ అర్బన్ క్రూయిజర్ టైజర్ లిమిటెడ్ ఎడిషన్‌ను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక ఎడిషన్, స్టైల్ ప్రీమియం నెస్‌ని మెరుగుపరచడంపై దృష్టి సారించి రూపొందించబడిందని టొయోటా కిర్లోస్కర్ మోటార్, సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ విభాగ ప్రతినిధి శబరి మనోహర్ తెలిపారు. కస్టమర్‌లకు మరింత ఆనందం ఇస్తూ ఈ పరిమిత ఎడిషన్ రూ. 20,160 విలువ కలిగిన టొయోటా జెన్యూన్ యాక్సెసరీస్ (టిజిఏ) ప్యాకేజీతో వస్తుందన్నారు.అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివ్ ఎడిషన్‌ను ఇటీవలే పరిచయం చేసిన తర్వాత అర్బన్ క్రూయిజర్ టైజర్ ఫెస్టివ్ ఎడిషన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. 1.0 లీ టర్బో 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ మరియు 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్‌లో ఇది లభిస్తుందన్నారు. సమీప డీలర్ షిప్‌లో గాని, ఆన్‌లైన్‌లో గాని బుక్ చేసుకోవచ్చని చెప్పారు.

వైసీపీలోకి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : వైసీపీ అధినేత మాజీ సీఎం వైయస్ జగన్‌మోహన్ రెడ్డి సమక్షంలో ప్రత్తిపాడు నియోజకవర్గం ధర్మవరం చెం దిన మాజీ డిసిసిబి డైరెక్టర్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి ముదునూరి మురళీకృష్ణ రాజు గురువారం తాడేపల్లి వైసీపీ ప్రధాన కార్యాలయంలో మురళీ కృష్ణంరాజుకి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మురళి కృష్ణంరాజును అభినందించారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని మురళీ కృష్ణంరాజుకి జగన్ పిలుపునిచ్చారు. మురళి కృష్ణంరాజును వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విజయ సాయి రెడ్డి, మిథున్ రెడ్డి, వైవి సుబ్బారెడ్డి, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, కాకినాడ జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు కురసాల కన్నబాబు ఆధ్వర్యంలో మురళీకృష్ణ రాజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

పల్లెల అభివృద్ధితోనే దేశప్రగతికి సోపానం

విశాలాంధ్ర - ఆలమూరు : పల్లెల అభివృద్ధితోనే దేశ ప్రగతికి సోపానం అవుతుందని, దీనికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మండలంలోని మూలస్థానం, బడుగువానిలంక, మడికి, చెముడులంక, చొప్పెల్ల గ్రామలలో పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా రూ.1.37 కోట్లతో అభివృద్ధి పనులకు గురువారం ఆయన భూమి పూజ చేసి, శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఇందులో మూలస్థానం ప్రధాన కాలువ వంతెనపై రూ.10 లక్షలతోను, ఈ గ్రామ ఇందిరా కాలనీలో రూ.27 లక్షలతో రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బడుగువానిలంకలో ఏటిగట్టు వద్ద రూ. 30 లక్షలతో నిర్మించే రోడ్డుకు శంకుస్థాపన చేశారు. మడికి శివారు చిలకలపాడులో రూ. 20 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. చెముడులంక శివారు గాంధీనగర్‌లో రూ. 20 లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. చొప్పెల్ల కాలనీలో రూ. 30 లక్షలతో నిర్మిస్తున్న రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4వ రోజు పల్లె పండుగ కార్యక్రమం విజయవంతంగా సాగిందన్నారు. గత జగన్ ప్రభుత్వ పాలన వైఫల్యాలతో గ్రామాలు అభివృద్ధి లేక విలవిలలాడాయని నేడు పండుగలా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. గ్రామాల్లో ఈ అభివృద్ధి ఆరంభం మాత్రమేనని రానున్న రోజుల్లో పూర్తి స్థాయిలో గ్రామాల అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సమావేశం

విశాలాంధ్ర - జగ్గంపేట : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం సాదా సీదాగా సాగింది. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అత్తులూరి నాగబాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అధికారులు వారి శాఖల పనితీరు గురించి, వారి శాఖల ద్వారా జరిగే అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఎన్నికై మూడు సంవత్సరాల గడుస్తున్నా మేము గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయలేదన్నారు. మండల పరిషత్ నుంచి నిధులు ఇవ్వకపోవడంతో ప్రజలు మమ్మల్ని ప్రశ్నిస్తున్నారని రామవరం ఎంపిటిసి దొడ్డ శ్రీను అధికారులను అడిగారు. ఇక నుంచి వచ్చే నిధులను సభ్యులకు కేటాయించడం జరుగుతుందని ఎంపిడిఓ ఏవిఎస్ చంద్రశేఖర్ సమాధానమిచ్చారు. ఈ సమావేశంలో జడ్పిటిసి ఒమ్మి బిందు మాధవి, జగ్గంపేట మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - నిడదవోలు : పట్టణంలోని మెయిన్ రోడ్, గణేష్ చౌక్, గణపతి సెంటర్, యర్నగూడెం రోడ్, శాంతినగర్, వైస్సార్ కాలనీ పరిధిలో, 11కేవీ గాంధీనగర్ పరిధిలో గాంధీ నగర్, రాయపేట, ఇందిరా నగర్ ఏరియాలలోశు క్రవారం ఉదయం 08.00 గంటల నుండి మధ్యాహ్నం 13:00 గంటల వరకు 11 కెవి నిడదవోలు టౌన్ 2 విద్యుత్ ఫీడర్ మరమ్మత్తులు, ట్రీ కటింగ్ నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయము కలుగునని ఏపీ ఈపీడీసీఎల్ ఈ ఈ నారాయణ అప్పారావు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఏపీ ఈపీడీసీఎల్ ఈ ఈ నారాయణ అప్పారావు గురువారం ఒక ప్రకటనలో కోరారు.

ఉత్తమ వైద్య సేవలు అందించాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - సామర్లకోట : కార్పొరేట్ వైద్య సేవలకు దీటుగా ప్రభుత్వ వైద్య సేవలు అందించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప కోరారు. సామర్లకోట ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార వేడుకలలో ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడారు. వైద్యులు పేద ప్రజలకు మంచి వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వానికి మంచి పేరు ప్రతిష్టలు సాధించాలన్నారు. నేతలు అధికారులు ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ఇక్కడ ఆసుపత్రి నిర్మాణం చేయగా, ఇప్పుడు మళ్లీ మరింత అభివృద్ధి చేసే అవకాశం లభించింది అన్నారు. ఆసుపత్రికి కావలసిన పలు అంశాలను మెడికల్ ఆఫీసర్ అమల తెలుపగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే చిన్నరాజప్ప హామీ ఇచ్చారు. జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామిబాబు, బిజెపి నాయకులు విత్తనాల వెంకటరమణ, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమిషనర్‌కు ప్రజా సమస్యలు పట్టవా....

- బహుజన్ సమాజ్ పార్టీ పిఠాపురం ఇన్చార్జి ఖండవల్లి లోవరాజు

విశాలాంధ్ర - పిఠాపురం : ప్రజా సమస్యలు పరిష్కరించని పిఠాపురం మున్సిపల్ కమిషనర్ మాకు అవసరం లేదని బహుజన్ సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి, పిఠాపురం నియోజవర్గం ఇంచార్జ్ ఖండవల్లి లోవరాజు అన్నారు. వివరాల్లోకి వెళితే పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలో 25వ వార్డు ఎస్సి పేటలో పబ్లిక్ వాడకం నీరు, ఎస్సీ పేట మీదుగా సుమారు 6 వార్డులకు సంబంధించిన నీరు పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలో 25వ వార్డు, ఎస్సి పేటలో మున్సిపాలిటీ అధికారులు ఈ మార్గం ద్వారా పంపిస్తూ ఉన్నారు. కానీ మున్సిపాలిటీ పర్మినెంట్ అయిన కాలువ లేదు కాబట్టి, అక్కడ రైతు పంట కాలువలోనికి వదులుతున్నారని లోవరాజు ఆరోపించారు. వర్షాకాలంలో ఆ మురుగునీరు వారి పొలాలలో నిల్వ ఉండడం వలన అక్కడ దోమలు, క్రిమి కీటకాలు చేరి పేటలోని ప్రజలు రోగాలు బారిన పడుతున్నారన్నారు. 2014వ సంవత్సరములో తాను టిడిపి కౌన్సిలర్‌గా ఉన్నప్పుడు ఎన్నో సార్లు కౌన్సిల్ మీటింగ్లో అడిగానని, కానీ దీనిపై ఎవరూ స్పందించలేదన్నారు. ఆ రైతు భూమిలోకి వదలుతుండడం వలన ఎస్సీ పేట ప్రజలకు ఎన్నో రోగాలు వస్తున్నాయని, కానీ దీనిపై స్పందన ఇప్పటికీ కూడా లేదని, మున్సిపల్ అధి కారులు దృష్టి పెట్టలేదన్నారు. ఆ రైతు భూమిని మెరక చేస్తే ఈ వచ్చే మురికి నీరు ఎస్సీ పేటను ముంచెత్తుతుందన్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్థిరమైన కాలువను ఏర్పాటు చేయాలని కోరామన్నారు.ఈ విషయమై జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలికు గ్రీవెన్స్‌లో పిర్యాదు చేశామన్నారు. దీనిపై దృష్టి సారించిన కలెక్టరేట్ సిబ్బంది తక్షణమే సమస్య పరిష్కరించాలని పిఠాపురం మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పిర్యాదు దారుడు ఖండవల్లి లోవరాజుకు కలెక్టరేట్ సిబ్బంది ఫోన్లో సంప్రదించి తమ సమస్య పరిష్కారం అయ్యిందా? అని అడిగారని, దానికి తన సమస్య పరిష్కారం అవ్వలేదని, సమస్య వున్న ప్రాంతానికి మున్సిపల్ అధికారులు వచ్చి పరిశీలించారని, శాశ్వత పరిష్కారం ఏర్పాటు చేయడానికి 40 రోజులు గడువు కావాలని మున్సిపల్ కమిషనర్ కోరారని కలెక్టరేట్ సిబ్బం దికి తెలియజేశామన్నారు. సమస్య పరిష్కారం కాలేదు కానీ అదే కాలువపై పని చేసినట్టు నకిలీ బిల్లులు చూపించి వాటిపై సొమ్ములు చేసుకుంటున్నారని లోవరాజు ఆరోపించారు. ప్రజా సమస్యల కోసం తాను కలిసేందుకు మున్సిపల్ కార్యాల యానికి వెళ్ళిన్న ఒక జాతీయ పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జికే ఆయన దర్శనం కలగ లేదు అంటే, సామాన్య ప్రజలు కలవడం జరిగే పని కాదన్నారు. అటువంటి వ్యక్తి పిఠాపురం మున్సిపాలిటీలో ఉండడం సరికాదని, ఇప్పటికే కమిషనర్ పై పలు ఆరోపణలు వచ్చాయన్నారు. పిఠాపురం శాసనసభ్యుడు, రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ తన పేషియల్ మంచి అధికారంలో నియమించుకుంటున్నారు తప్ప తనను ఓట్లు వేసి అసెంబ్లీ గెలిపించిన పిఠాపురం నియోజకవర్గ అధికారులపై కన్నెత్తైనా చూడట్లేదని లోవరాజు ఆరోపించారు. ఇదే సమస్యపై పిఠాపురం జనసేన పార్టీ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న మర్రెడ్డి శ్రీనివాస్ కూడా తన ఫిర్యాదు అందజే శాననన్నారు. దీనిపై ఎటువంటి స్పందన అందలేదన్నారు. మున్సిపల్ కమిషనర్ కనకా రావుపై ఎంక్వయిరీ నిమిత్తం విచ్చేసిన కాకినాడ ఆర్డిఓ, స్పెషల్ ఆఫీసర్లకు మళ్లీ తమ ఫిర్యాదును అందించామన్నారు.

ఘనంగా జిల్లాస్థాయి విద్య వైభవ్ ఒలింపియాడ్ పోటీలు

విశాలాంధ్ర - అమలాపురం : ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పీఎం శ్రీ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఘనంగా జిల్లాస్థాయి విద్య వైభవ్ ఒలింపి యాడ్ పోటీలు నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం కమల కుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పీఎంశ్రీ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జిల్లాస్థాయి పోటీలను స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యా వైభవ్ ఒలింపియాడ్ పోటీలను నిర్వహించామన్నారు. జిల్లాలో ఉన్న 26 పీఎంశ్రీ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారని. పోటీల్లో భాగంగా విద్యా వైభవ్ ఒలింపియాడ్, మంథన్ మండల్, డిజిటల్ క్వెస్ట్, డిస్కవరీ లెర్నింగ్ అండ్ లోకల్ సైట్స్ అంశాలలో ఈ పోటీలు నిర్వహించామన్నారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులను జిల్లా విద్యాశాఖ అధికారి ఎం కమలకుమారి, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఏ మధుసూదన్ రావు, అమలాపురం ఉప విద్యాశాఖ అధికారి జి సూర్యప్రకాష రావు, సమగ్ర శిక్ష ఏఎంఓ పి రాంబాబు, సీఎంఓ బివివి సుబ్రహ్మణ్యం, జిల్లా సైన్స్ అధికారి జివిఎస్ సుబ్రహ్మణ్యం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం వి విజయ కుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమలకుమారి, సమగ్ర శిక్ష ఏపీసీ ఏ మధుసూదన రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసి వారిలో పోటీ తత్వాన్ని పెంపొందించే దుకు ఈ పోటీలు ఉపకరిస్తాయన్నారు. ప్రోగ్రాం నోడల్ అధికారి పి రాంబాబు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు జిల్లా స్థాయి పోటీలను నాలుగు కేటగిరీల్లో నిర్వహించామన్నారు. పీఎంశ్రీ పాఠశాలల 25 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల విద్యార్థులను ప్రోగ్రాం నోడల్ అధికారి పి రాంబాబు ప్రకటించారు. విద్యా వైభవ్ క్విజ్ పోటీలలో ప్రథమ స్థానంలో జెడ్పిహెచ్ఎస్ పి గన్నవరం విద్యార్థి బి సింధు, ఎల్ అజేయుడు, ద్వితీయ స్థానంలో మండపేట శ్రీ గౌతమి మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు ఎస్ దీక్షిత, ఎస్ గీతాశ్రీ, తృతీయ స్థానంలో జెడ్పి హెచ్ఎస్ హసన్ బాధ విద్యార్థులు సిహెచ్ ఎన్ని మహేశ్వరి, సిహెచ్ తనుశ్రీ నిలిచారు. మంథన్ మండల్ డిబేట్లో కే గంగవరం మండలం దంగేరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి డిఎం ఎల్ఎస్ఎస్ విద్య, అయినవిల్లి మండలం సిరిపల్లి జడ్పీ హెచ్ ఎస్ విద్యార్థిని ఎం సాయి ఆశ్రిత, రామచంద్రపురం మండలం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని కే హర్షిణి దుర్గ, డిస్కవర్ అండ్ లోకల్ సైట్స్ ఫోటో ఎగ్జిబిషన్లో రాజోలు మండలం కడలి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని వి శ్రీలక్ష్మీ జ్యోతి, అమలాపురం మహాత్మా గాంధీ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థి ఎం దత్త గోవింద్, మలికిపురం మండలం బట్టేలంక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని సిహెచ్ వైష్ణవిలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారని అదే విధంగా డిజిటల్ క్వెస్ట్ పోటీల్లో ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని జి శేష పద్మవైష్ణవి, ఐ పోలవరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎన్కెఎస్ఎస్ మీనన్, మండపేట ఎస్జీ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని వై ప్రణీతలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారన్నారు. విజేతలకు త్వరలోనే రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. నాలుగు కేటగిరీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ పోటీలకు సమన్వయకర్తగా ఎంజీ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మకాయల గణేశ్వరరావు విత్తనాల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు రాజరాజేశ్వరి, పల్లయ్య శర్మ, పివిఎస్ ప్రసాద్, ఎం వెంకటేశ్వరరావు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పీఎంశ్రీ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థో రంగంలో ఫిజియోథెరపీ ఎంతో కీలకం

విశాలాంధ్ర - రాజానగరం : ఆర్థో రంగంలో ఫిజియోథెరపీ ఎంతో కీలకమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా ఆర్థో మెడికల్ ఎడ్యుకేషన్,వైద్య మరియు ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ జి.రఘునందన్ అన్నారు. మండలంలోని జిఎస్ఎల్ వైద్య కళాశాల నందు జిఎస్ఎల్ విద్యాసంస్థలు అధినేత డాక్టర్ గన్ని భాస్కరరావు ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ పి.అప్పారావు అధ్యక్షతన గురువారం ఫిజియోథెరపీ స్నాతకోత్సవ వేడుకలు జరి గాయి. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రా ఆర్థో మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ జి. రఘునందన్ మాట్లాడుతూ ఆర్థో విభాగంలో ఫిజియోథెరపీ ప్రధాన స్తంభం అన్నారు. ఫిజియోథెరపీ పట్టాలు పొంది బయటకు వెళ్తున్న వారికి ప్రభుత్వ ,ప్రైవేట్ పరంగా మంచి అవకాశాలు ఉన్నాయని చెప్పారు.తమ వృత్తి ని ప్రేమిస్తూ రోజురోజుకి వృత్తిపరంగా దినదినా భివృద్ధి చెందాలని సూచించారు. మహి ళలు ప్రథమ స్థానం కైవసం చేసుకోవడం హర్షణీయమన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన తూర్పు గోదావరి జిల్లా సూపరిం టెండెంట్ ఆఫ్ పోలీస్ డి.నర్సింహా కిషోర్ మాట్లాడుతూ మంచపై ఉన్న రోగికి ఆత్మీయ స్నేహితుడు ఫిజియోథెరపిస్ట్ మాత్ర మేనని అన్నారు. ప్రమాదాలు భారిన పడిన,శాస్త్ర చికిత్సలు భారిన పడ్డ వ్యక్తులకు ఆత్మస్థైర్యాన్ని అందించి మనో ధైర్యాన్ని నింపేవారిని ఫిజియోథెరపిస్ట్ అని తన అనుభవాలను పంచుకున్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన సినీ నటులు, యోగా, స్ట్రెస్ థెరపిస్ట్ డాక్టర్ భద్రం మాట్లాడుతూ వివిధ బాధలతో ఆసుపత్రికి వచ్చే రోగులను ఉపశమనం కల్పించే తరుణంలో రోగిని తనను తానుగా భావించి సేవలందించాలని కోరారు. ప్రతి ఒక్కరు నిత్య విద్యార్థిగా ఉండాలని, వైద్య రంగంలో ప్రతి ఒక్కరికీ సానుభూతి ఉండడం అన్నిటికన్నా ముఖ్యమైన అంశమన్నారు. అమ్మాయిలు ఉన్నత ప్రతిభ కనబరచడం అభినందనీయమని అన్నారు. జిఎస్ఎల్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ గన్ని భాస్కరరావు మాట్లాడుతూ జీవితంలో ప్రతిఒక్కరు లక్ష్యాన్ని ఎంచుకోవాలని లేకుంటే గమ్యస్థానానికి చేరుకోలేరని చెప్పారు. తమ జీవితంలో యోగను ఒక దిన చర్యగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి.అప్పారావు మాట్లాడుతూ ఇప్ప టికే బిపిటి విభాగంలో 21 బ్యాచ్లు,ఎంపిటి నుండి 20 బ్యాచ్ లు బయటకు వెళ్లినట్లు చెప్పారు.ప్రస్తుత స్నాతకోత్స వంలో 108 మంది విద్యార్థులు పట్టాలు పొందినట్లు చెప్పారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో గెలిచిన విద్యార్థులతో పాటు మొత్తం 108 మందికి మెడల్ వేసి, సర్టిఫికెట్ అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్. కె.మిశ్రా, స్వతంత్ర హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ నోరి వేణు గోపాల్,జిఎస్ఎల్ సూపరిండెంట్ డాక్టర్ టీవీఎస్పీ మూర్తి, వైద్యులు డాక్టర్ చతుర్వేది, వివిధశాఖల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలో రారాజు శ్రీకృష్ణ దేవరాయ

-ఎమ్మెల్యేలు పంతం, వనమాడి

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజాపాలనలో రాజులకే రారాజు శ్రీకృష్ణ దేవరాయలు వారు అని రూరల్ ఎమ్మెల్యేలు పంతం నానాజీ, కాకినాడ ఎమ్మెల్యే వన మాడి కొండబాబు, దేశ భాష లందు తెలుగు లెస్సా అని చెప్పిన మగధీరుడు కాపు జాతికే వన్నెతెచ్చిన గొప్ప మహారాజు అని ఆంధ్రా కాపు సద్భావన సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి యేసు దాసు కొనియాడారు. స్థానిక ఎన్ఎఫ్సిఎల్ రోడ్ కాపు కళ్యాణమండపం జంక్షన్ వద్ద ఆంధ్రాకాపు సద్భావన సంఘం గౌరవ అధ్యక్షులు బసవా ప్రభాకరరావు, కార్యదర్శి చట్టీడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహారాజ ఆంధ్ర భోజ శ్రీకృష్ణ దేవరాయలు 495 వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయల వారికి గజమాల వేసి ప్రజా ప్రతినిధులు, ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ ఎప్పుడు మన దేశ అభివృద్ధి గురించి మాట్లాడుకోవాలంటే రాయలవారి కాలం నుండి పరిపాలన గుర్తు చేసుకోవాలని 500 సంవత్సరాల క్రితమే రాయల పాలన ఒక స్వర్ణ యుగంగా చరిత్ర చెబుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, కాపు సద్భావన సంఘం ఉపాధ్యక్షులు మాధవరపు పట్టాభి రామయ్య, అడపా ప్రకాష్ నాయుడు, కోశాధికారి రంగనాయకులు, మీడియా ప్రతినిధి బిందాన సురేష్ బాబు, కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి లక్ష్మణరావు, సీతయ్య దొర, తుమ్మలపల్లి వాసు, దామిశెట్టి శ్రీను, కొప్పిశెట్టి శ్రీను, కోన సోమేష్, రెడ్డినం రాజా, కర్ణాసుల సత్యనారాయణ, నూకల బలరాం, కనపర్తి నూకరాజు పాల్గొన్నారు.

వారాహి అమ్మవారి నూతన ఆలయ ప్రారంభం

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరు పట్టణంలోని గోదావరి నది తీరం14 వ వార్డు బ్రిడ్జిపేట సమీపంలో వారాహి అమ్మవారి నూతన ఆలయ ప్రారంభం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొని అమ్మవారికి పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిధులు గౌరవ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకు తెలుగుదేశం పార్టీ దృశ్యం కమిటీ సభ్యులు కంటమని రామకృష్ణ జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి కొవ్వూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాయన రామకృష్ణ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని సూర్యదేవర రంజిత్ కుమార్, జనసేన నాయ కులు పి.వి.రామారావు, బీజేపీ నాయ కులు పరిమి రాధాకృష్ణ విచ్చేసిన అతిరథ మహారథులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో 14 వ వార్డు తెలుగు దేశం పార్టీల ఇంచార్జ్ వగల ప్రతాప్ , జనసేన పార్టీ ఇంచార్జ్ రాంప్రసాద్ , బిజెపి ఇంచార్జ్ రణప్రతాప్, జనసేన నాయకులు విజయరాజు పాల్గొన్నారు.

రాయల్ క్లబ్ పిటిషన్ కొట్టివేత

విశాలాంధ్ర - యానాం : పుదుచ్చేరి యానాంలో "వినోద కార్యక్రమాల పేరిట గ్యాంబ్లింగ్ నిర్వహణ అనుమతి కోరుతూ యానాం రాయల్ క్లబ్బు సుప్రీం కోర్ట్ లో దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ను న్యాయమూర్తులు బుధవారం కొట్టివేశారు. రాయల్ క్లబ్బుకు యానాం మున్సిపాలిటీ లైసెన్స్ రద్దు చేయడం, లీజు అగ్రిమెంట్ను సదరు క్లబ్బు స్వాధీనం చేయడం వంటి కారణాలవల్ల పిటిషన్ కొట్టివేస్తున్నట్లు సుప్రీంకోర్ట్ తెలిపింది. యానాంలో రాయల్ క్లబ్బు ఎలాంటి గ్యాంబ్లింగ్ కార్యకలాపాలు జరపకుండా ఆ సంస్థ పిటిషన్ సుప్రీంకోర్టు బుధవారం డిస్మిస్ చేయడం పట్ల పుదుచ్చేరి ప్రభుత్వం ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు. మల్లాడి. దొడ్డి దారిన సొమ్ములు సంపాదించాలని భావించే కొందరికి సుప్రీం కోర్టు తీర్పు చెంప పెట్టు లాంటిదన్నారు. క్లబ్బు శాశ్వతంగా మూతపడేందుకు సహకరించిన ముఖ్యమంత్రి రంగసామి తదితరులకు మల్లాడి కృతజ్ఞతలు తెలిపారు.

వైసీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కాకినాడ : నగరంలో దుమ్ములపేట ప్రాంతానికి చెందిన మత్స్యకారులు, టీడీపీ నాయకులపై మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్ర శేఖరరెడ్డి అనుచరులు మరణాయుధాలతో దాడులకు పాల్పడ్డారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి జనసేన సీనియర్ నాయకుడు, మల్లాడి రామారావు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మల్లాడి రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తి చేశారు. గత అయిదేళ్ల వైసీపీ పాలనలో కాకినాడ నగరంలో రౌడీరాజ్యం నడచిందని, కానీ ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి అధికారం చేపట్టినా, రౌడీ సంస్కృతి మారలేదన్నారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా రౌడీమూకపై కఠినచర్యలు తీసుకుని శాంతిభద్రతలు కాపాడాలని మల్లాడి లేఖలో పేర్కొన్నారు.

భారతీయ కిసాన్ సంఘం మహాసభను విజయవంత చేయాలి

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ఈనెల 20న ప్రత్తిపాడు లయన్స్ క్లబ్లో నిర్వహించే భారతీయ కిసాన్ సంఘం జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాసంశెట్టి రాజా కోరారు. ఈ మహాసభలో ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిస్తామన్నారు. అలాగే రైతు సమస్యలు పరిష్కారానికి ఉద్యమ ప్రణాళిక రూపొందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు గోపు నారాయణ అధ్యక్షతన జరిగే ఈ మహాసభకు బీకేఎస్ అఖిల భారత రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జలగం కుమార్ స్వామి, రాష్ట్ర అధ్యక్షుడు పరిమి రాఘవులు, అలాగే రాష్ట్ర ప్రతినిధులు శ్రీధర్ రెడ్డి, ఎల్లపు సూర్యనారాయణ, పతి రాజు, ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమం రాజకీయాలకు అతీతంగా రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మండల వ్యాప్తంగా రెవెన్యూ గ్రామ సభలు

విశాలాంధ్ర - సీతానగరం : మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఏ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అక్టోబర్ 18వ తేదీ నుండి నవంబర్ 11వ తేదీ వరకూ రైతుల పొలం సమస్యల పై గ్రామ సభలు జరుగుతాయని అన్నారు. ఈ సభలు అక్టోబర్ 18 కూనవరం, 19 బొబ్బిల్లంక, 21 హుండేశ్వరపురం, 22 జలిమూడి, 23 సింగవరం, 24 వంగలపూడి, 25,26 ముగ్గళ్ళ, 28,29 సీతానగరం, నవంబర్ 4,5 నల్లొండ, 11,12 నాగంపల్లీ గ్రామాల్లో రెవెన్యూ అధికారుల సమక్షంలో సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున రైతులు మీ భూ సమస్యలను ఈ సభలు ద్వారా పరిష్కారం చేసుకోవాలని కోరారు.

పట్టభద్రులంతా ఓటు నమోదు చేసుకోండి

విశాలాంధ్ర - కడియం : పట్టభద్రులంతా తప్పని సరిగా ఓటు నమోదు చేసుకోవాలని కడియం మండల ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్ సూచించారు. కడియం మండల నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్‌ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యప్రసాద్ మాట్లాడుతూ రానున్న ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం కోసం పట్టభద్రులంతా సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. నవంబర్ 2021 నాటికి డిగ్రీ లేదా ఇతర డిగ్రీ పట్టా పొందిన వారు ఓటు నమోదు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాల నుండి తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి అభ్యర్థి పోటీలో ఉంటారని చెప్పారు. నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, బూత్ ఇంచార్జ్‌లు పట్టభద్రులు ఓటు నమోదు చేసుకునేలా చూడాలని సత్య ప్రసాద్ అన్నారు.

విద్యార్థులకు ఐడెంటిటీ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర - కొవ్వూరు : మండలంలోని వేములూరు గ్రామం దొరయ్య చెరువు దగ్గర ఉన్న ఎంపీపీ స్కూల్ విద్యార్థులకు ఐడెంటిటీ కార్డ్స్‌ను నక్క కృష్ణ, మల్లేశ్వరి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలలో ఉండాలని, వారికి అవసరం వచ్చిన మేమంతా వారికి అండగా ఉంటామని ఈ కార్యక్రమానికి సహకరించిన స్కూల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాధర్ చక్రవర్తి, మండల రైతు అధ్యక్షుడు అక్కిన రాంబాబు జనసేన నాయకులు మధ్య శేఖర్ వార్డు మెంబర్ బాణాల లక్ష్మీ వీరబాబు స్కూల్ టీచర్స్ శ్రీనివాసు, రాజేశ్వరి పాల్గొన్నారు.

పురుషోత్తపల్లి సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - నిడదవోలు : పురుషోత్తపల్లి సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ నారాయణ అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు.33 కేవి పురుషోత్తపల్లి ఫీడర్ ట్రీ కటింగ్, మైంటెనెన్సు పనులు నిర్వహణ కొరకు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు 33/11 కే. వి. పురుషోత్తపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధి లోని పురుషోత్తపల్లి , మద్దూరు, విజ్జేశ్వరం, గోపవరం, డి. ముప్పవరం, జీడిగుంట, కలవచర్ల, సమిశ్రగూడెం, మునిపల్లి గ్రామల పరిధిలోని వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు సరఫరాలో అంతరాయము కలుగునని, ఉదయం 5 గంటల నుండి 9 గంటల వరకు, మధ్యాహ్నం 1 గంట నుండి 5 గంటల వరకు 3ఫేజ్ విద్యుత్ సరఫరా చేయబడుతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ప్రకటనలో నారాయణ అప్పారావు కోరారు .

వాల్మీకి జయంతి వేడుకలు

విశాలాంధ్ర - దేవరపల్లి: దేవరపల్లి తహశీల్దార్ కార్యాలయంలో గురువారం వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి తహశీల్దార్ రాజ్యలక్ష్మి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస, వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో ముగ్గురు అరెస్టు

- భారీగా బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం

విశాలాంధ్ర - రాజమండ్రి : కడియం మండలం కడియపులంకకు చెందిన కర్రి వెంకటేశ్వర రావు ఇంట్లో జూన్18, 2024 వ తేదీన తలుపులు బద్దలుకొట్టి గదిలో బీరువా తలుపులు తెరచి బీరువాలో ఉన్న 108 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు కిలోల వెండి వస్తువులు, రూ.1.08 లక్షల నగదు ఎవరో గుర్తుతెలియని దొంగలు దొంగిలించుకుని పోయారని ఇచ్చిన పిర్యాదు పై కడియం పోలీస్ స్టేషన్‌లో జూన్ 19 వ తేదీన కేసు నమోదు చేయగా చోరీకి సంబంధించి ముగ్గురిని అరెస్టు చేసినట్లు సెంట్రల్ జోన్ డిఎస్పి రమేష్ బాబు తెలిపారు. ఈ చోరీకి సంబంధించి కడియం పోలీస్ స్టేషన్లో ఆయన వివరాలను వెల్లడిస్తూ కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు, రాజమండ్రి సిసిఎస్ సిఐ పైరాంబాబు, క్రైమ్ బ్రాంచ్ సిబ్బందితో ప్రత్యేక దర్యాప్తు చేపట్టగా కడియపులంక జాతీయ రహదారి పక్కన ఉన్న చాకలి రేవు వద్ద గుంటూరు జిల్లా తెనాలి మండలం నందివెలుగు గ్రామానికి చెందిన పిల్లి సురేష్, అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం తాతపూడికి చెందిన కాండ్రేగుల శ్రావణ కృష్ణ అనుమానస్పదంగా తిరుగుచుండగా వారిని అదుపులోకి తీసుకుని విచారించగా ఇరువురు కొద్దికాలంగా దొంగతనాలు చేస్తున్నామని, పై చోరీ కేసులో కూడా వారే దొంగతనము చేసినట్లు అంగీకరించినట్లు తెలిపారు. అలాగే ఈ దొంగతనంతో పాటు పలుచోట్ల చోరీలకు పాల్పడినట్లు అంగీకరించినట్లు తెలిపారు. దీనిపై ఇరువురిని విచారించగా చోరీకి చేసిన బంగారు, వెండి వస్తు వులను తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం కుతుకులూరు గ్రామానికి చెందిన పెరవలి వద్ద నివాసం ఉంటున్న పోతంశెట్టి గోపాలకృష్ణ వద్ద ఉం చినట్లు ముద్దాయిలు అంగీకరించినట్లు తెలిపారు. అలాగే పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండలో రెండు దొంగతనాలు, ప్రకాశం జిల్లా దర్శి, బాపట్ల జిల్లా చందోలులో చోరీలు చేసినట్లు పోలీసులు తెలి పారు. కడియం పరిధిలో దొంగిలించిన వస్తువులతో పాటు, పెనుగొండ, దర్శి 129 గ్రాములు బం గారపు ఆభరణాలు, 7.810 కిలోల వెండి వస్తు వులను ముద్దాయిల నుండి స్వాధీనపర్చుకుని వీరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి కోర్టుకు తరలిం చినట్లు తెలిపారు. కేసును ఛేదించి దొంగలను పట్టుకున్న పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

పేదల బియ్యం పక్కదారి పడుతుంటే..... ప్రభుత్వం ఏం చేస్తుంది...

- కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు బాలేపలి



విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : వైసిపి పాలనలో పేదలకు అందాల్సిన చౌక ధర దుకాణాల సరుకులు పక్కదారి పట్టాయని ఉద్యమాలు చేసిన కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఉదాసీనంగా వ్యవహరించడం పట్ల సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి నగర అధ్య క్షులు బాలేపల్లి మురళీధర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో టన్నుల కొద్దీ బియ్యం అక్ర మంగా వైసిపి నాయకులు విదేశాలకు కాకినాడ పోర్ట్ ద్వారా తరలించారని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆధారాలతో సహ పట్టుకుని కేసులు పెట్టినప్పటికీ అక్రమార్కులపై తగిన చర్యలు తీసుకోవడంలో మాత్రం విఫలమయ్యారన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు ఉపయోగ పడాల్సిన బియ్యంను అక్రమ మార్గాల ద్వారా రైస్ మిల్లులకు చేర్చి దళారీలు కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి పేదల పొట్ట కొడుతున్న ఈ లింక్ సిస్టమ్ ను నిర్వీర్యం చేసి చౌక ధర దుకాణాల ద్వారా పేద లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు.

కానూరులో డిస్లెక్సియాపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - పెరవలి : పెరవలి మండలం భవిత ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రం ఆధ్వర్యంలో కానూరు నంబర్ 3 పాఠశాల నుండి డిస్లెక్సియా పై అవగాహన పెంచేందుకు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు షేక్ మస్తాన్ మాట్లాడుతూ డిస్లెక్సియా అనేది ఒక రకమైన అభ్యసన వైకల్యమే అని, వ్యాధి కాదని, పిల్లలు తెలివిగా వున్నప్పటికీ చదవడం, రాయడం లో ఇబ్బంది కలిగి ఉంటారని అన్నారు. కుటుంబం, స్నేహితులు సహాయపడాలని, వారిలోని క్రీడలు, నాటకం, కళలు వంటి సృజనాత్మక శక్తిని గుర్తించి ప్రోత్సహించాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఐఇఆర్‌పిలు పి నాగమణి, కె.శాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టర్ దృష్టికి చేనేతల సమస్యలు

విశాలాంధ్ర - కడియం : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కడియం మండలం దుళ్ళ సర్పంచ్ కొండపల్లి పట్టియ్య ఆధ్వర్యంలో దుళ్ళ, వీరవరం, మురమండకు చెందిన చేనేత కార్మికులు కలెక్టర్ ప్రశాంతికి తమ సమస్య లను వివరించారు. జిల్లాలో చాలా సంవత్సరాల నుండి చేనేత వృత్తిపై ఆధారపడి తామంతా బతుకుతున్నామని, ప్రస్తుతం ఈ వృత్తి మీద తమకు జీవనానికి సరిపడా ఆదాయం రావటం లేదని తెలిపారు. అనేక సంవత్సరాల నుండి తాము తయారు చేస్తున్న చేనేత వస్త్రాలు అమ్మకాలు లేక చేనేత సొసైటీల వద్ద చాలా సరుకు ఉండిపోయిందని, వెంటనే సొసైటీలో ఉన్న చేనేత వస్త్రాలను మార్కెటింగ్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ దృష్టికి తమ సమస్యను తీసుకువెళ్లారు. పవర్లూమ్స్ నుంచి చేనేత మగ్గాలకు చాలా పోటీ ఉందని, తమకు కూడా శిక్షణ ఇప్పించినట్లయితే మర మగ్గాలను ఏర్పాటు చేసుకుంటామని, దానికి జిల్లాలో తగిన ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను వారు కోరారు.

పల్లె పండుగ ప్రగతికి అండగా

విశాలాంధ్ర - రాజానగరం : పల్లె పండుగ గ్రామాల ప్రగతికి అండగా నిలుస్తాయని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు మండలంలోని రాదేయపాలెం, పాత తుంగపాడు,కొత్త తుంగపాడు, జి. యర్రాంపాలెం, సంపతనగరం,కొండ గుంటూరు గ్రామాల్లో సుమారు రూ.90 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకట రమణ చౌదరి, నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జీ నిరుకొండ వీరన్న చౌదరి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5సంవత్సరాలు వైయస్సార్ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ధృఢ సంకల్పంతో యంజియస్ఆర్ జియస్ నిధులతో ఈ పనులు చేపడుతున్నారని చెప్పారు. తొలుత శ్రీరాముడి దివ్యచరిత్రను సంపూర్ణ మానవాళికి పరిచయం చేసిన ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా మహర్షి చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన టీడీపీ బిజెపి నాయకులు, ప్రభుత్వ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని సీతానగరం గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు కళాశాల ప్రిన్సిపల్ చిట్టిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ హరేరామకృష్ణ, తెలుగు అధ్యాపకురాలు సుధామయి, అధ్యాపకులు నాగేశ్వరావు, సుబ్బారావు, మాధవ్, షేక్ దుర్గామదినా, మీనాక్షి, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సరీ ప్రాంతాలలో కెఫ్టేరియా ఫ్లవర్ స్టాల్స్

కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర- కడియం : తూర్పుగోదావరిజిల్లా కడియం మండలం వేమగిరి నుండి పొట్టిలంక వరకూ ఉన్న కెనాల్ బండ్లు ప్రాంతాన్ని ప్లాంట్స్, ఫుడ్ అనుబంధ ఆహార పదార్థాలు, కాఫ్టేరియా లు ఏర్పాటు చేసే క్రమంలో క్షేత్ర స్థాయిలో పర్యటించి నివేదిక అందచేయాలని ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. కలక్టరేట్లో కడియం, వేమగిరికి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు, నర్సరీ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏకో టూరిజం అభివృద్ధి కోసం అధికారులు ప్రాథమికంగా గుర్తించిన వివరాలతో కూడిన పిపిటి ఇచ్చారని అన్నారు. ఇందులో భాగంగా పర్యావరణానికి ఎటువంటి ఆటంకం

లేకుండా జంగిల్ క్లియరెన్స్ చేపట్టి షాపులు ఏర్పాటు, కేఫ్టేరియా నిర్మాణాలు, స్వాగత ద్వారం, ముఖ ద్వారం తదితర అంశాలతో కూడి ఎక్కడెక్కడ ఏర్పాట్లు చెయ్యాలో సూచిస్తూ సమగ్ర వివరాలు అందచేశారని అన్నారు. ఆమేరకు ఎవరి ఎక్కడ షాపులు కేటాయించాలో నిర్ణయం తీసుకోంటామని తెలిపారు. ఇదే క్రమంలో నర్సరీలు ఉన్న ప్రాంతానికి అనుసంధానం చేస్తూ మూడు ప్రదేశాల్లో ఫుట్ వే బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రతిపాదించారని అన్నారు. ఆమేరకు సంబంధిత నర్సరీ యాజమాన్యం అంగీకారం వ్యక్తం చెయ్యాల్సి ఉంటుందన్నారు. కలిదిండి నర్సరీలలో రెండు చోట్ల జీప్ రైడర్స్ ఏర్పాటు కోసం ప్రతిపాదన చేశామని, వాటికి ఆయా నర్సరీ అసోసియేషన్లు చర్చించుకుని అంగీకారం వ్యక్తం చెయ్యాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో టూరిజం ప్రాంతీయ సంచాలకులు వి. స్వామి నాయుడు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మార్నాని సత్యనారాయణ, కడియం ఎంపిపి వెంకట సత్య ప్రసాద్, సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్ అసోసియేషన్ చైర్మన్ పోల రాజు, జిల్లా టూరిజం అధికారి వెంకటా చలం, ఏపిఎంఐపి పిడి దుర్గేష్, తహసీల్దార్ పోశయ్య, ఎంపిడిఓ రమేష్, గణపతి, నరసయ్య పాల్గొన్నారు.

దేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలి

యువతకు జడ్పీచైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ సూచన

విశాలాంధ్ర - ఏలూరు : దేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడే గురుతరమైన బాధ్యత యువతపై ఉందని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. గురువారం స్థానిక సిహెచ్ ఎస్ డి సెయింట్ థెరిస్సాస్ (అటానమస్) మహిళా కళాశాలలో జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యువజనోత్సవాలు 2024 నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పి చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ జ్యోతి ప్రజ్వలనచేసి యువజనోత్సవాలను ప్రారంభించారు. స్వామి వివేకానంద చిత్రపటా నికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ సంస్కృతి, సాంప్రదాయాలను యువత కాపాడాలన్నారు.యువతలో ఉన్న ప్రతిభను వెలికితీయుటకు యువజన ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. కళాప్రదర్శనల ద్వారా జిల్లా ఖ్యాతిని జాతీయస్థాయిలోకి తీసుకువెళ్లాల న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా మార్చ డానికి కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థి దశ నుండే విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విరివిగా పాల్గొని దేశానికి, రాష్ట్రానికి, మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. ప్రభుత్వం అందరికి విద్య అందించాలని వారికి మంచి భవిష్యత్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో విద్యారంగం అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. జిల్లా యువజన ఉత్సవాల్లో పాల్గొనడం తనకు ఎంతగానో సంతోషాన్ని ఇచ్చిందని సాంస్కృతిక పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. సెట్‌వెల్ సిఇఓ కె.ఎస్. ప్రభాకరరావు మాట్లాడుతూ రానున్న జనవరి 12వ తేది స్వామి వివేకనంద జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు జిల్లాస్థాయి యువజనోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి రాష్ట్రస్థాయి పోటీలకు ఎం పిక చేస్తామన్నారు. ఇన్నోవేషన్ ఇన్‌సైన్స్ టెక్నాలజీ, జానపద నృత్యం గ్రూపు, జానపద గీతం గ్రూపు, జానపద నృత్యం సోలో, జానపద గీతం సోల, కవిత్వం, స్టోరి రైటింగ్, పెయింటింగ్, వక్తృత్వ అంశాల్లో పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా యూత్ ఆఫీసర్ డి. కిషోర్,డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి ఎన్ ఎస్ కృపావరం,జిల్లా ఉపాధికల్పనాధికారి సి.మధు భూషణరావు, ప్రభుత్వ ఐటి కాలేజ్ ప్రిన్సిపాల్ రజిత,ఆర్టిస్టు యం.కాంతారామ్, మ్యూజిక్ డైరెక్టర్ డా. వాసు,యం.డి. ఖాజావలి,జి. ప్రవీణ్ కృష్ణ, గండికోట రాజేష్,సిహెచ్ ఎస్ డి సెయింట్ థెరిస్సాస్ (అటానమస్) మహిళా కళాశాల ప్రిన్సిపాల్ మెర్సీ, టూరిజం అధికారి పట్టాభి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అభివృద్దే నిజమైన పల్లె పండుగ

విశాలాంధ్ర - నిడదవోలు : అభివృద్ధి ఫలాలు పల్లె ప్రజలకు అందినప్పుడే నిజమైన పల్లె పండుగ అని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ అన్నారు. నిడదవోలు మండలం అట్లపాడు గ్రామంలో పల్లె పండుగ వారోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. గ్రామ సర్పంచ్ దాయం రత్నకుమారి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో దుర్గేష్ మాట్లాడుతూ అభివృద్ధి పొలాలు అన్ని వర్గాల ప్రజలకు అందినప్పుడే నిజమైన పల్లె పండుగ అన్నారు. అనంతరం రాష్ట్ర మంత్రివర్యులు కందుల దుర్గేష్ జనసేన పార్టీ జెండా స్తూపం ఆవిష్కరించి పార్టీజెండాను ఎగరవేసారు. సదరన్ జోన్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన దుర్గేష్‌ను పూలమాలతో సత్కరించి, పూలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ దాయం రత్నకుమారి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పోలిరెడ్డి వెంకటరత్నం,కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలి

కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు: బాల్యవివాహాల వల్ల కలిగే అనర్ధాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో గురువారం మిషన్ వాత్సల్య రెండవ త్రైమాసిక సమావేశం కలెక్టర్ వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి కె . రత్న ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలపై సమాచారం అందించేందుకు జిల్లా అంతటా 1098 టోల్ ఫ్రీ నెంబరును మరింత విస్తృత పరచాలన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్క పౌరుడు చైతన్యవంతులు కావాలని, దానికనుగుణంగా ప్రతి పబ్లిక్ ప్రదేశాల్లో కూడా 1098 నెంబర్‌ను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో కొన్ని హాస్టల్స్ ను తనిఖీ చేసిన సమయంలో గుర్తించిన లోపాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.హాస్టల్స్ లోను మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. సమావేశంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సాధికారత అధికారి కె.ఎల్.వి. పద్మావతి,ఏలూరు డిఎస్పీ డి. శ్రావణ్ కుమార్, ఎల్ డిఎం డి. నీలాద్రి,డిఈఓ ఎస్. అబ్రహం, డిఎమ్ హెచ్ఓ డాక్టర్ ఎస్. శర్మిష్ట,సోషల్ వెల్ఫేర్ జెడి వి. జయప్రకాష్, జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసరు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ పనులు పూర్తి : జేసీ రాహుల్ కుమార్

విశాలాంధ్ర - నరసాపురం: రైతులకు, ముంపు గ్రామాల ప్రజలకు ప్రయోజనం చేకూరేలా వివిధ ఇరిగేషన్ పనులను చేపట్టి పూర్తి చేశామని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ నరసాపురం మండలం దర్బరేవు డ్రైన్‌కు సంబంధించి రూ.23 లక్షలతో చేపట్టిన పూడికతీత పనులు, యలమంచిలి మండలం కాజా అవుట్ ఫాల్ స్లూయిజ్ కు సంబంధించి రూ.20 లక్షలతో చేపట్టిన షట్టర్ పనులు, రుస్తుం బాధ మీడియం డ్రైన్, నత్తలావ మైనర్ డ్రైన్ కు సంబంధించి రూ.7.70 లక్షలు, బియ్యపు తిప్ప గ్రామంలో నల్లిక్రిక్ బండ్ పనులు రూ.12 లక్షలతో చేపట్టిన పనులను జాయింట్ కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పనులకు సంబంధించిన నిధులను గత సంవత్సరం నవంబర్ నెలలో పూర్వపు కలెక్టర్ ఎమర్జెన్సీ నిధుల నుండి మంజూరు చేశారని, ఇరిగేషన్ శాఖ అధికారులు జేసీకి వివరించారు.ఈ పర్యటనలో నర్సాపుర్ం ఆర్డీవో దాసిరాజు, నరసాపురం తాహసిల్దార్ రాజేశ్వరి, పాలకొల్లు తహసిల్దార్ దుర్గాకిషోర్, గోదావరి హెడ్ వర్క్ డివిజన్ కాశీవిశ్వేశ్వరరావు, సత్యనారాయణ,కన్జర్వెన్సీ ఏఈ సుబ్బారావు, ఈ కె. పావణ్య ఉన్నారు.

ఎంపీపీ రవి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - జగ్గంపేట : కిర్లంపూడి ఎంపీపీ తోట రవి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హాజరై రవితో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు రవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ రవితో కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు, గండేపల్లి వైస్ ఎంపీపీ కుంచే రాజా, టీడీపీ నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు, జనపరెడ్డి సుబ్బారావు, కొమ్ముల కన్నబాబు, బస్వా వీరబాబు, కిర్లంపూడి మండలం టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, నీలం శ్రీను, అనుకూల శ్రీకాంత్, కంచుమర్తి రాఘవ, బుపాలపట్నం ప్రసాద్, పైడిపాల సూరిబాబు, సర్వసిద్ది లక్ష్మణరావు, జ్యోతుల రాంబాబు బోదిరెడ్ల సుబ్బారావు, మారిశెట్టి గణేష్ పాల్గొన్నారు.

100 మీటర్లు ముందుకు వచ్చిన సముద్రం

భయాందోళనలో సముద్ర తీర ప్రాంతాల ప్రజలు

విశాలాంధ్ర - మొగల్తూరు : మండలంలోని కేపీ పాలెం,పేరుపాలెంలో సముద్రం సుమారు 100 మీటర్లు ముందుకు రావడంతో తీర ప్రాంత వాసుల్లో అలజడి చెలరేగింది. అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురవడంతో సముద్రం ఉగ్రరూపం దాల్చింది. దీంతో సముద్రంలో రాకాసి అలలు ఎగసిపడడంతో కెరటాలు బీచ్ లోని సిసి రోడ్డు వరకు వస్తున్నాయి. తీర ప్రాంతంలోనివాసం ఉంటున్న ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.ఇప్పటికే సముద్రంలో వేటకు వెళ్ల కుండా మత్స్యకారులను అధికారులు అప్రమత్తం చేశారు. చిరు వ్యాపారులు సముద్రం ముందుకు రావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

అపోహలు వద్దు : కలెక్టర్

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజల్లో పది రూపాయలు (10/-) నాణెం చెల్లుబాటు పై ఉన్న అపోహలు తొలగించడం కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ నేతృత్వంలో గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి సమక్షంలో పది రూపాయలు నాణెం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పది రూపాయలు నాణెం సంబంధించి ఏ విధమైన అపోహలు నమ్మవద్దని, పలు రకాలతో ముద్రితమైన అన్ని పది రూపాయలు నాణెం విధిగా చెల్లుతాయని కలెక్టర్ తెలియజేశారు. రూ.10 నాణెం తిరస్కరించడం శిక్షార్హమని యూనియన్ బ్యాంక్ ప్రజలకు తెలియజేశారు.

కాకినాడ నుంచి పంచారామానికి ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ ఆర్టీసీ డిపో నుండి కార్తీకమాసం సందర్భంగా పంచరామ క్షేత్రం దర్శనానికి ప్రత్యేక బస్సులు నడుపనున్నామని డిపో మేనేజర్ ఎంత మనోహర్ వెల్లడించారు. గురువారం పంచారామ కరపత్రాలను ఆవిష్కరించారు. డిపో నుండి ఒకేరోజు అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామ, సామర్లకోట పంచారామ క్షేత్రాలు దర్శించవచ్చన్నారు. ఎక్స్‌ప్రెస్ రూ.910/-, అల్ట్రా డీలక్స్ రూ.1120/-, సూపర్ డీలక్స్ రూ.1160/- టిక్కెట్ ధరగా నిర్ణయించామని తెలిపారు. శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం, వివిధ పుణ్యక్షేత్రాలకు భక్తులు ఆర్టీసీ నుండి బస్సులో అద్దెకి ఇవ్వనున్నట్లు మేనేజర్ మనోహర్ అన్నారు.